Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 62

శనివారం,
ఆగస్టు, 12, 2023

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri


## అభివృద్ధిని చూసి తట్టుకోలేక

### ఆగమాగమవుతున్న ప్రతిపక్షాలు : ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి : అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దూసుకెళ్తుంటే ప్రతిపక్షాలకు ఏం చేయాలో తెలియక బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. వివిధ అభివృద్ధి పనులకు రూ.146.55 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.మెడికల్ కళాశాలలో హాస్టల్ ఇతర మౌలిక వసతుల కల్పన కోసం 110 కోట్లు, చెక్ డ్యాముల నిర్మాణానికి 16 కోట్లు, రోడ్లు సైడు కాలువలు నిర్మాణానికి 20.55 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుంది. వీఆర్ఏల సర్దుబాటు గృహలక్ష్మి పథకం అమలు, బీసీ గురుకుల వృత్తుల వారికి, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తుండడంతో ప్రతిపక్షాలకు దిక్కుతోచగా పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.సెప్టెంబర్ మొదటి వారంలో సీఎం కేసీఆర్ పర్యటన ఉంటుందని జిల్లా కలెక్టరేట్ భవన సము దాయం, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల భవనాలను ప్రారంభోత్సవం చేస్తారన్నారు.



## మరో 'చంద్రయాన్' చేపట్టిన రష్యా..

**ఇస్రో కంటే 2 రోజుల ముందే జాబిల్లిపై ల్యాండింగ్**

**దక్షిణ ధ్రువపు రహస్యాలను వెలికితీసేందుకు లూనా-25 రాకెట్ ప్రయోగం**

**తెల్లవారుజామున 2.00కు వాస్టోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి నింగికెగసిన రాకెట్**

**ఆగస్టు 21న చంద్రుడిపై దిగే అవకాశం**

మాస్కో: అర్థశతాబ్దం క్రితం అంతరిక్ష రంగంలో అగ్రగామిగా వెలుగొందిన రష్యా మరోసారి సారి తన సత్తా ప్రపంచానికి చాటేందుకు సిద్ధమైంది. చంద్రుడి దక్షిణ ధృవపు రహస్యాలను వెలికితీసేందుకు చంద్రయాన్ తరహాలో తాజాగా లూనా-25 రాకెట్‌ను ప్రయోగించింది. రష్యా కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2.00 గంటలకు వాస్టోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి లూనా-25 నిప్పులు కక్కుతూ నింగికెగసింది. రష్యా అంతరిక్ష సంస్థ రాస్‌కాస్మానాస్ ప్రకటన ప్రకారం, మరో ఐదు రోజుల్లో ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యను చేరుకుంటుంది. అనంతరం, జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగేందుకు అనువైన ప్రదేశం కోసం కొన్ని రోజుల పాటు అన్వేషించి అనంతరం చంద్రుడిపై దిగుతుంది. ఆగస్టు 21న ఈ వ్యోమనౌక చంద్రుడిపై దిగే అవకాశం ఉందని రాస్‌కాస్మానాస్ నిపుణుల పేర్కొన్నారు.



## చైనా ఓ ఆర్థిక టైమ్‌బాంబ్..

### జోబైడెన్ తీవ్ర వ్యాఖ్యలు

అమెరికాః,అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చైనా ఆర్థిక వ్యవస్థపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జనాభా, ఆర్థిక సమస్యలు చైనా ను పేలడానికి సిద్ధంగా ఉన్న టైమ్ బాంబులా మార్చేశాయని అన్నారు. చైనా పరిస్థితి.. మిగిలిన ప్రపంచాన్ని భయపెడుతోందన్నారు. గురువారం యూటాలోని పార్క్‌సిటీలో ఫండ్ రెయిజింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న సందర్భంగా బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనాలో వృద్ధి మందగించిందని.. దీనికి తోడు అక్కడ పనిచేసేవారి కంటే రిటైరైపోయేవారి సంఖ్యే అధికంగా ఉండటం సమస్యాత్మకంగా మారిందన్నారు అమెరికా అధ్యక్షుడు. 'అత్యధిక నిరుద్యోగ రేటు కొనసాగుతోంది. దీంతో వారు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. అది ఏమాత్రం మంచిది కాదు. సాధారణంగా చెడ్డవారికి సమస్యలుంటే.. వారు మరింత చెడు పనులే చేస్తారు' అని సంచలన వ్యాఖ్యలు చేశారు.



## అమెరికాలో కరోనా కొత్త వేరియంట్ కలకలం

(అమెరికా),: కరోనా వైరస్ పేరు వింటే ఇప్పటికీ గుండెలో గుబులు పడుతుంది. పోయినట్టే పోయి కొత్త కొత్త వేరియంట్లతో మహమ్మారి ఎప్పటికప్పుడు తన ఉనికిని చాటుకుంటోంది.తాజాగా అమెరికాలో కరోనా వైరస్ కొత్త వేరియంట్ ఇప్పుడు కలకలం రేపుతోంది. ఈజీ. 5 అనే వేరియంట్ ప్రస్తుతం దేశంలో 17 శాతం కొత్త కరోనా వైరస్ కేసులకు కారణమవుతోందని అమెరికా అంటువ్యాధుల నియంత్రణ సంస్థ వెల్లడించింది.ఈ కొత్త రకం వేరియంట్ ఒమిక్రాన్ జాతికి చెందిన ప్రస్తుతమున్న ఎక్స్‌బీబీ 1.9.2 రికాంబినెంట్ వైరస్ నుంచి పుట్టుకొచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు.




## బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు పాతర

**ఐపిసి,సిసిపి లను మార్చేలా చట్టాలకు పదును భారతీయ నాగరిక్ సురక్షా సంహితగా ఐపిసి అత్యాచార కేసుల్లో కఠిన శిక్షలకు ప్రతిపాదన లోక్‌సభలో ప్రవేశ పెట్టిన కేంద్రహోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ, : ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సంచలనానికి తెరదీసింది. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ క్రిమినల్ చట్టాలైన ఐపీసీ, సీసీపీ, ఐఈఏ స్థానాల్లో కొత్త చట్టాలను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఐపీసీ స్థానంలో 'భారతీయ న్యాయ సంహిత' కొత్త చట్టాన్ని తీసుకోరాబోతోంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలకమైన మూడు బిల్లులను శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను ప్రక్షాళన చేసి కొత్తవాటిని ప్రవేశపెట్టడమే లక్ష్యమని ఈ సందర్భంగా లోక్‌సభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ స్థానంలో 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత', ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో 'భారతీయ సాక్ష్య' చట్టాలకు సంబంధించిన బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. ఇక శాంతి భంగం కలిగించే నేరాలు, సాయుధ తిరుగుబాటులు, విధ్వంసకర చర్యలు, విజభనవాద కార్యకలాపాలు లేదా భారత ఐక్యత, సమగ్రతకు సంబంధించిన చట్టాలను సవరించిన చట్టాలలో చేర్చనున్నారు. మరోవైపు మహిళలు, పిల్లలు, హత్యలు, ప్రభుత్వ వ్యతిరేక నేరాలను కొత్త బిల్లుల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక తొలిసారిగా చిన్నచిన్న నేరాలకు సంఘసేవను శిక్ష విధించ బోతున్నారు. అంతేకాదు..



## పార్లమెంట్‌లో పసలేని మోడీ ప్రసంగం

**మణిపూర్ అల్లర్లపై స్పష్టత ఇవ్వని ప్రధాని విమర్శలు గుప్పించిన విపక్ష నేతలు**

న్యూఢిల్లీ, :పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ బదులిచ్చిన తీరు పట్ల విపక్షాలు పెదవివిరిచాయి. ప్రధాని ప్రసంగంలో పస లేదని మణిపూర్ హింసాకాండపై ఆయన ప్రసంగంలో 90 నిమిషాల పాటు ఎలాంటి ప్రస్తావన లేదని ఆక్షేపించింది. సభ నుంచి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం ఈ అంశాన్ని ప్రస్తావించారని మండిపడింది. ప్రధాని మోదీ అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు బదులిస్తుండగా విపక్ష ఇండియా కూటమి ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రధాని తన ప్రసంగం ప్రారంభించిన 90 నిమిషాల వరకూ ఉద్దేశపూర్వకంగానే మణిపూర్ ప్రస్తావన తీసుకురాలేదని విపక్ష ఎంపీలు వాకౌట్ చేసిన తర్వాత తన వైఖరి మార్చుకుని ఈశాన్య రాష్ట్రంలో అల్లర్ల గురించి ప్రస్తావించారని టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రైన్ మండిపడ్డారు. మోదీ ప్రసంగంలో టెఫ్లాన్ కోటింగ్ అదృశ్యమైందని, మునుపటి జోష్, మెరుపు మాయమయ్యాయని అన్నారు.



## సిద్ధూ భార్యకు క్యాన్సర్..

### చికిత్స ఫొటోలు వైరల్


న్యూ ఢిల్లీ,: కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ .. తన భార్య నవజ్యోత్ కౌర్ ఫోటోలను షేర్ చేశారు. నవజ్యోత్ కౌర్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. బెడ్‌పై రెస్టు తీసుకుంటున్న ఆమెకు భోజనం తినిపిస్తున్న ఫోటోను సిద్ధూ షేర్ చేశారు. అయిదోసారి కీమో సెషన్‌కు తన భార్య హాజరైనట్లు సిద్ధూ తెలిపారు.



## ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలకు ఇది నిదర్శనం..

### 'పాలమూరు'కు పర్యావరణ అనుమతులపై మంత్రి కేటీఆర్ హర్షం

హైదరాబాద్: పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లభించడంపై మంత్రి కేటీఆర్ స్పందించారు. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల రైతులకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలకు ఇది ఫలితం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు యుద్ధప్రాతిపదికన పూర్తవుతుందని ఆయన ట్వీట్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల ను సాధించింది. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ పరిధిలోని ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ (ఈఏసీ) కేంద్ర జల్‌శక్తిశాఖకు సిఫారసు చేయగా, అనుమతులు ఇక లాంఛప్రాయమే కావడం విశేషం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం 34వ ఈఏసీ సమావేశం నుంచి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. ఈఏసీ సభ్యులు సందేహాలను లేవనెత్తుతూ, నివేదికలను కోరుతూ వాయిదా వేస్తూ వచ్చారు. ఒక దశలో ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతుల మంజూరును సైతం తిరస్కరిస్తూ ప్రాజెక్టు ప్రతిపాదనలను పక్కనపెట్టింది.అయినప్పటికీ తెలంగాణ ప్రభు త్వం మొక్కవోని దీక్షతో ఈఏసీ కోరిన విధంగా సంబంధిత డాటాను సమర్పిం చింది. దీంతో ఎట్టకేలకు ఈ ఏడాది జూన్ 27న నిర్వహించిన ఈఏసీ 48వ సమావేశంలోనే పాలమూరు ప్రాజెక్టు ప్రతిపాదనలపై సుదీర్ఘమైన చర్చ కొనసా గింది.






## క్రీడలకు దూరంగా ఉండటం వల్లే...

# విద్యార్థుల్లో ఆత్మహత్యలు

### మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : ప్రస్తుత సమాజంలో చిన్నారులకు కావాల్సిన అసలైన విద్య క్రీడలతోనే లభిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యంగా సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి.. జిల్లాలో ఉన్న 155 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్స్ లకు క్రీడ సామగ్రితో కూడిన కిట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితాన్ని చదవడంలో క్రీడలదే ప్రముఖ పాత్ర అన్నారు. చిన్న,చిన్న కారణాలకు పిల్లలు ఇటీవల కాలంలో అఘాయి త్యాలకు పాల్పడటానికి కారణం తరగతి గది, హాస్టల్ గదికి పరిమితమవుతూ క్రీడలకు దూరంగా ఉండటం, క్రీడా స్ఫూర్తి కొరవడటమే పిల్లల అఘాయి త్యాలకు కారణం అన్నారు. ప్రస్తుత ఆధు నిక యుగంలో సెల్,టీవీలకే పరిమితమ వుతుండటంతో చిన్న, చిన్న కారణాలకు ఒత్తిడికి గురవుతున్న పిల్లలను బయట పడేయటంలో క్రీడలదే ప్రధాన పాత్ర అన్నారు. క్రీడలలో గెలుపు, ఓటముల ద్వారా వచ్చే అనుభవాలు జీవితంలో వచ్చే ఆటు, పోటులను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇటీవల తాను సూర్యాపేట నియోజక వర్గంలో నిర్వహించిన క్రీడల్లో సైతం వేలాదిగా ప్రజలు పాల్గొనడం, అందునా, మహిళలు 27 వేల మంది పాల్గొనడం నాకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. 50 ఏండ్ల వయసులో సైతం మహిళలు కబడ్డీ ఆడటం మంచి విషయమన్నారు. పిల్లలకు ఉపయోగపడే ఏ కార్యక్రమంలో అయినా నా భాగస్వామ్యం ఉంటుందన్న మంత్రి, క్రీడలతో కూడిన పరిపూర్ణ విద్యకు కేరాఫ్ గా ను ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది సూర్యాపేట జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చారు.

## ఈశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజామంటలు)**

మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఏనుగు ఈశ్వర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌా%. ఈశ్వర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. పొన్నం వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవి, ఊరడి జయపాల్ రెడ్డి, మ్యాక స్వామి, ఏనుగు కోటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ని కలసిన విఆర్ఓ లు



**జమ్మికుంట ఆగస్ట్ (ప్రజామంటలు)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇటీవల ఎంఆర్ఓ ఆఫీస్ లో పనిచేస్తున్న విఆర్ఓ లను రెగ్యులర్ చేసి వివిధ శాఖలకు కేటాయించగా జమ్మికుంట మున్సిపల్ లో నూతనంగా జాయిన్ అయిన వారు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యోగస్తులకు మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.

## జగిత్యాలలో గంజాయి విక్రేత అరెస్ట్ రెండున్నర కిలోల గంజాయి స్వాదీనం వివరాలు వెల్లడించిన జగిత్యాల డీఎస్పీ వెంకటస్వామి




**జగిత్యాల ఆగస్టు 11 (ప్రజామంటలు)**

జగిత్యాలలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని జగిత్యాల పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారని జగిత్యాల డీఎస్పీ వెంకట స్వామి తెలిపారు. శుక్రవారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో టౌన్ సీఐ నటేష్ గౌడ్ తో కలిసి డిఎస్పీ వెంకట స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలో గంజాయి విక్రాయిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు సోదాలు చేసినట్లు వివరించారు. సోదాల్లో జగిత్యాల పట్టణంలోని జెండా మహలా ప్రాంతానికి చెందిన ఎస్.కే. ముఖత్ అనే యువకుడి వద్ద రెండున్నర కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. అతడి వద్ద నుంచి రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముఖత్ ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ వెంకట స్వామి తెలిపారు. సీఐ నటేష్ గౌడ్, ఎస్సై రహీమ్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## కోరుట్ల పట్టణంలో శాంతి భద్రతలను కాపాడాలని వినతిపత్రం ఇచ్చిన జువ్వాడి సోదరులు



**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**

కోరుట్ల పట్టంలో శాంతి భద్రతలను కాపాడాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణారావు లు జగిత్యాల జిల్లా పోలీసు అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ.... కోరుట్ల పట్టణంలో మొన్న జరిగిన హత్యతో పట్టణ ప్రజలు భయా ఆందోళనలకు గురై ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోని బ్రతుకుతున్నారు. ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా చూడలని బాధితుని కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారికి సమర్పించిన వినతిపత్రం లో కోరారు. వీరితో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం, పట్టణ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ హఫీజ్, రాష్ట్ర నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి శతావధాని శిరశినగల్ కృష్ణమాచార్యులు

# 'ఆగస్టు 12' శిరశినగల్ కృష్ణమాచార్యులు జయంతి



**- (రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి ఆగస్ట్ 11 (ప్రజామంటలు**

)తెలంగాణ గర్వించదగిన కవి శిరశినగల్ కృష్ణమాచార్యులు. అభినవ కాళిదాసు, నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండిత రత్న, ఉభయవేదాంత విద్వాన్, ఉభయ వేదాంతాచార్య, కోరుట్ల కృష్ణమా చార్యులు తదితర బిరు దాంకితులు. కృష్ణమాచార్యులు నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ గ్రామంలో 1905, ఆగస్టు 12 వ తేదీ క్రోధి నామ సంవత్సర, శ్రావణ శుక్ల విదియ నాడు రంగమ్మ, వేంకటా చార్య పుణ్య దంపతులకు జన్మించారు. బాల్యంలో పితా మహులైన సింగారాచార్యుల, తండ్రి గారైన వేంకటాచార్యుల వద్ద విద్యను అభ్యసించారు. తరువాత మాతామహులైన గోవిందా చార్యుల వద్ద 1914 నుండి 1921 వరకు ఏడు సంవత్స రాలు కావ్య, నాటక, అలంకార, సాహిత్య గ్రంథాలు, తిరు మంత్రార్థము, శ్రీ వచన భూషణ వ్యాఖ్యానము మొదలైన గ్రంథాలు అధ్యయనం చేశారు. ఆనంతరం వల్లంకొండలో కనకా పురం శ్రీనివాసాచార్యుల వద్ద తర్క ప్రకరణాలు, మోర్తాడు లో కందోర్భుల వెంకన్న వద్ద సిద్ధాంత భాగము, పిఠా పురంలో గుదిమెళ్ళ రంగాచార్య వద్ద వేదాంత మును అభ్యసించారు. ఆయన 1926 నుండి కోరుట్ల లోని ఉభయవేదాంత సంస్కృత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మపురి, కరీంనగర్ సంస్కృత పాఠశాలలలో విధులు నిర్వర్తించి, కోరుట్లలో ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చేశారు. పలువురు విద్యార్థులకు సంస్కృత సాహిత్యం నేర్పించారు. సంస్కృతాంధ్రాలలో 40కి పైగా గ్రంథాలను రచించారు. వీటిలో కావ్యాలు, శతకాలు, సుప్ర భాతాలు, స్తుతిగీతాలు, హరికథలు మొదలైనవి ఉన్నాయి కళాశాల అభ్యు దయం, రామానుజ చరితం, చిత్ర ప్రబంధం రత్నమాల (ఖండ కావ్యం) మనస్సందేశ కావ్యము, సంపత్కుమార సంభవ కావ్యము, గాంధీ తాత నీతిశతకము, గీతాచార్య మతప్రభావ శతకము, వెదిర వేంకటేశ్వరస్వామి సుప్రభాతము, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సుప్రభాతము, వేణుగోపాల స్వామి సుప్రభాతము, నంబులాద్రి నృసింహస్వామి సుప్రభాతము, పద్మావతీ పరిణయము (హరికథ) రుక్మిణీ కళ్యాణము (హరికథ) ముకుందమాల యామునాచార్యుల వారి స్తోత్ర రత్నగీత ములు విశిష్టాద్వైతమత సంగ్రహము వేదార్థ సంగ్రహము (అనువాదం) గురువంశ కావ్యనిధి, స్వీయ కవితాను జీవనం ఆత్మకథ తదితర రచనలు చేశారు. ఆయన కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి తదితర పట్టణాలలో అష్టావ ధానాలు, శతావ ధానాలు చేశారు. తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటి అవధానిగా కీర్తి గడించారు. నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండితరత్న, ఉభయ వేదాంత విద్వాన్, ఉభయ వేదాంతా చార్య మొదలైన బిరుదులు పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు, ఢిల్లీలో జియ్యర్ స్వామి, మొదటి ప్రపంచ తెలుగు మహా సభలలో ముఖ్య మంత్రి జలగం వెంగళరావు ఘనంగా సత్కరిం చారు. శతావధాని కృష్ణమా చార్యుల రచనలపై పలువురు కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీల్లో పిహెచ్‌డిలు చేశారు.

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**ఎల్కతుర్తి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, భూమి పూజ చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. ముఖ్యఅతిదులుగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న సతీష్ కుమార్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ పంచాయతీ ఏర్పడడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రజలందరూ బాగుండాలి అనేదే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్. రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కడారి రమా ప్రసాద్, ఎంపిటిసి బొంకూరి రజిత రవీందర్, ఉప సర్పంచ్ చేరాలు, వార్డు సభ్యులు సందీప్, శ్రీలత, హిమజ, పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, గుండా ప్రతాప్ రెడ్డి, వేముల




శ్రీనివాస్ దుగ్యాన్ని సమ్మయ్య, అల్లకొండ రాజు, మండల యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్, ఇందిరానగర్ గ్రామ ఉపాధ్యక్షులు అంబాల రాజ్ కుమార్, కార్తీక్, సందేళ్ల నరేష్, కడారి మురళి, ఐలయ్య, కొమురయ్య ఐలు మల్లు రాజారాం, ఈద్దయ్య రాములు, క్రాంతి మధు, శ్రీకాంత్, ప్రవీణ్, సురేందర్, రాజు, దినేష్, లక్ష్మి, లావణ్య, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ గొల్లలు ప్రాచీన పురావస్తు మ్యూజియం నిర్మాత డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి



**జనగామ ఆగస్టు 11 (ప్రజామంటలు)**

కురుమ గొల్లలు ప్రాచీన పురావస్తు మ్యూజియం నిర్మాతలని డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం కళ్లెం గ్రామంలోని బీరప్ప గుడిని శుక్రవారం సందర్శించారు.



శిలాయుగంలోని ఆది మానవులు మొదటగా పశువులను వేటాడి ఆకలి తీర్చుకున్నారు. కాలక్రమంలో పశువులను మచ్చిక చేసుకున్నారు. పశువుల మందలను మేపుతూ పశు పాలకులయ్యారు. ఈ క్రమమే గొల్ల కురుమల జీవితంలో నేటికీ కనిపిస్తుంది. గొల్ల కురుమలు అడవిలో బీరప్పను, ఇంట్లో మల్లన్నను పూజిస్తారు. వీరు తమ పూర్వీకులు ఉపయోగించిన సుమారుగా ఐదు వేల ఏళ్ల కిందటి కొత్త రాతి యుగం నాటి రాతి గొడ్డళ్లను, ఇతర పనిముట్లను సేకరించి భద్రపరచడంతో కొన్ని వేల కొత్త రాతియుగం నాటి పనిముట్లు బీరప్ప గుళ్ళల్లో దర్శనమిస్తాయి. వాటిని “లింగాలు” గా పూజిస్తారు. బీరప్ప గుళ్ళు బృహత్ శిలాయుగం నాటి నిర్మాణాలను పోలి ఉంటాయి. ఇనుమును ఉపయోగించిన కాలం వచ్చాక కత్తి, త్రిశూలం ,గొర్రెల ఉన్నిని కత్తిరించడానికి ఉపయోగపడే కత్తెర మొదలైనవి తమ ఇళ్లల్లో మల్లన్న దేవుని గుడిలో పూజిస్తారు. ఈ కారణంగా కురుమ గొల్లలు తొలి పురావస్తు మ్యూజియం నిర్మాతలుగా, పనిముట్లను ఆరాధించడంలో ఆద్యులుగా చెప్పవచ్చు. పాఠశాలల విద్యార్థులను- గొర్రెలు మేకలను కాసే గొల్ల కురుమల జీవన విధానాన్ని, బీరప్ప గుళ్లని పరిశీలించేల చేస్తే మానవుని చారిత్రక క్రమాన్ని సులభంగా అర్థం చేసుకుంటారు. ఉపాధ్యాయులు చొరవ చూపాలని పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## శోభారాణిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జగిత్యాల ఆగస్టు 11 (ప్రజామంటలు)**

ఇటీవల తెలంగాణా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయిన బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సన్మానించారు.. జగిత్యాలలోని శోభారాణి ఇంటికి వెళ్లిన నాయకులు మర్యాద పూర్వకంగా ఆమెను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ముంజాల రఘువీర్ గౌడ్, పోతునుక మహేష్, తోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**

పట్టణంలో వ్యవసాయ మార్కెట్ బిట్ బజార్ లో 2 ఎకరాలలో 4.5 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్, నక్కల రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ శివ కేసరి బాబు,ఎఫ్ సిఎస్ ఛైర్మెన్ గుమ్ముల అంజయ్య, చిక్కుల భూమయ్య, జుంబర్తీ శంకర్, బండారి విజయ్, జిలానీ, సుధాకర్, ఫాయేం, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు



**జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**

పట్టణ ఆర్ కె కన్వెన్షన్ హాల్ లో నవ్య బాలికల జూనియర్ కళాశాల ఫ్రేషర్స్ డే వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నేటి సమాజంలో చదువు తోపాటు సంస్కారం చాలా అవసరం. తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థలో చాలా మార్పు. విద్యార్థులు చదువు తో పాటు జనరల్ నాలెడ్జి అలవర్చుకోవాలి. సామాజిక మరియు కరెంట్ అఫైర్స్ పై దృష్టి సారించాలి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 16 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు అయ్యాయి. జగిత్యాలలో 7 రెసిడెన్షియల్ కళాశాలలు నూతనంగా ఏర్పాటు. ఐటి రంగంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీ లు ఉంటే నేడు రాష్ట్ర ఏర్పాటు తర్వాత 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, కరస్పాండెంట్ నరేష్, ప్రిన్సిపల్ ఈశ్వర్, కౌన్సిలర్ లు శివ కేసరి బాబు, కూతురు రాజేష్, పాక్స్ ఛైర్మెన్ సందీప్ రావు, యూత్ అధ్యక్షులు గిరి, సర్పంచ్ రాజేందర్ రెడ్డి, నాయకులు చెట్ పల్లి సుధాకర్, కూతురు శేకర్, రవి శంకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


## గంగపుత్ర సంఘ భవనానికి మూడు లక్షల నిధులు



**జగిత్యాల రూరల్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**

జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామ గంగపుత్ర సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి గంగపుత్ర సంఘ భవనానికి మూడు లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రొసీడింగ్ కాపీని గంగపుత్ర సంఘ సభ్యులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రైతు బందు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ, తదితరులు ఉన్నారు.

## పదోన్నతి పొందిన కానిస్టేబుల్, హెూదా చిహ్నాం అలంకరించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**

ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ కి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాంను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటస్వామి, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ పాల్గొన్నారు.

## ఛలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి జయప్రదం చేయండి



**జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
ఛలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి అధిక సంఖ్యలో తరలి రావాలని రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే సబను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ అన్నారు. జనగామ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత కార్మికుల సంఘం పోరాట ఫలితమే చేనేత బీమా 75 సం.లకు పెంచబడిందని అన్నారు. ఈ సభను చూసి రాజకీయ పార్టీలకు కనువిప్పు కలగాలని, రాబోవు ఎన్నికల్లో బీసీ పద్మశాలిలకు జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులను కేటాయించాలని జనార్దన్ డిమాండ్ చేశారు.



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మోడల్ స్కూల్ కాలేజ్ లో ఫ్రెషర్స్ డే లో డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్ప కూలిన 'ప్రదీప్తి' అనే ఇంటర్ విద్యార్థిని. ఆసుపత్రికి తరలించే లోపు మృతి. అప్పటి వరకు తమతో వుండి ఒక్కసారిగా ఇలా జరగడంతో తోటి విద్యార్థులు విషాదంలో మునిగి పోయారు.

## కలెక్టర్ కు జాతీయ జెండా అందజేత



**జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని మోదీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా 2.0 కార్యక్రమం చేపట్టినట్లు జనగామ పోస్టల్ సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షకురాలు మూల రమాదేవి తెలిపారు. ఈ నేపధ్యంలో గురువారం జనగామ కలెక్టర్ శివలింగయ్య జాతీయ జెండా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయలన్న నినాదంతో తపాలా శాఖ లో జెండాలు 25 రూపాయలకు విక్రయిస్తున్నామని, ఈ క్రమంలో పోస్ట్ ఆఫీస్ లో జాతీయ జెండా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, జనగామ బిక్షపతి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సమస్యలపై కోరుట్లలో గల్ఫ్ దీక్ష (రామ కిష్టయ్య సంగన భట్ల)




**ధర్మపురి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
గల్ఫ్ కార్మికుల సమస్యల సాధన కోసం శనివారం కోరుట్ల పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉదయం 11 గంటలకు తమ బృందం గల్ఫ్ భరోసా దీక్ష చేస్తున్నట్లు గల్ఫ్ జెఏసి ప్రతినిధి చల్లగాలి శ్రీను తెలిపారు. అన్ని ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు గల్ఫ్ దీక్షకు సంఘీభావం తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ లతో కూడిన సమగ్రమైన సాంఘిక భద్రత (సోషల్ సెక్యూరిటీ) పథకం ప్రవేశ పెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, ప్రవాసి భారతీయ బీమా యోజన అనే రూ. 10 లక్షల విలువైన ప్రమాద బీమా పథకంలో సహజ మరణం ను కూడా చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రేషన్ కార్డుల్లో, ఓటరు లిస్టులో గల్ఫ్ కార్మికుల పేర్లు కొనసాగించాలని, ఎన్నారైలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఆన్ లైన్ ద్వారా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, గల్ఫ్ లో ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులకు రైతు బీమా వర్తింపజేయాలని, తక్కువ చదువు, తక్కువ నైపుణ్యం, తక్కువ ఆదాయం కలిగిన గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని, తెలంగాణ ఏర్పడిన గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణకు చెందిన 1,800 కి పైగా కార్మికులు గల్ఫ్ దేశాలలో మృతి చెందారు. 2014 కంటే ముందు కూడా వేలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో అమరులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సామాజిక భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ మరియు ప్రత్యేక నిధితో కూడిన 'గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు' ఏర్పాటు చేయాలన్నవే తమ డిమాండ్లని వివరించారు.

# పరామర్శ





**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
కోరుట్ల పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ కౌన్సిలర్స్ వాహబ్ మరియు అబ్దుల్ వహీద్ కుటుంబ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావులు పరామర్శించారు. అనంతరం మూడు రోజుల క్రితం కోరుట్ల పట్టణ నడి బొడ్డున దుండగుల చేతుల హత్య గురి అయిన పోగుల లక్ష్మీ రాజం సతీమణి పోగుల ఉమారాణి 9 వార్డు కౌన్సిలర్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీం, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, చిలువేరి విజయ్, హమీద్, అయూబ్, అజయ్, ముజిబిత్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం జిపిలో రికార్డుల మాయాజాలం

- 2014 నుండి 2017-18 రికార్డులు ఎక్కడ
- ముచ్చటగా ముడిపడని ముగ్గురు డిఎల్ పివో ల విచారణ
- నలుగురు డిపివో లు మారినా రికార్డులు స్వాధీనం చేసుకోని వైనం
- అధికారులను కాపాడేందుకే రికార్డుల మాయాజాలం తెరపైకి



బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం పై 2023 మార్చ్ 14న విచారణ చేపట్టిన మెట్ పల్లి డిఎల్ పివో శ్రీనివాస్.



**బుగ్గారం ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంలో రికార్డుల మాయాజాలం నెలకొని ఉందని ఉన్నతాధికారుల నివేదిక చెబుతోంది. ఇప్పటివరకు ముచ్చటగా ముగ్గురు డివిజనల్ పంచాయతీ అధికారులు బుగ్గారం జీపి నిధుల దుర్వినియోగం పై విచారణ చేపట్టారు. ఆ ముగ్గురి విచారణ కూడా నేటికీ ముడిపడడం లేదు. నలుగురు జిల్లా పంచాయతీ అధికారులు మారినా కూడా బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం పై చట్టబద్ధంగా సరైన చర్యలు చేపట్టక పోవడం అతిశయోక్తి గా మారింది. గ్రామస్తుల పిర్యాదు మేరకు మొదటిసారి విచారణ 2020 సెప్టెంబర్ 17న అప్పటి డీఎల్పివో ప్రభాకర్ చేపట్టారు. సక్రమంగా రికార్డులు, సరైన బిల్లులు, సరైన తీర్మానాలు, సరైన అనుమతులు లేని వాటిని గుర్తించి కొంతవరకు నిధుల దుర్వినియోగాన్ని బట్టబయలు చేశారు. సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ చుక్క శ్రీనివాస్, గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా, జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎస్ నరేందర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి కొంత సొమ్ము రికవరీ కూడా చేశారు. కానీ ఉన్నతాధికారులు చట్టపరంగా ఎలాంటి చర్యలు గైకొనలేదనే ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయి. రెండోసారి విచారణ 2022 జూన్ 28న అప్పటి డివిజనల్ పంచాయతీ అధికారిణి కనకదుర్గ 15 పిర్యాదులపై విచారణ చేపట్టారు. క్షేత్రస్థాయిలో కూడా రికార్డుల ప్రకారం కొన్ని పనులను మాత్రమే ఆమె ప్రత్యక్షంగా ప్రజా క్షేత్రంలో పరిశీలించారు. గ్రామస్తులంతా బుగ్గారం బస్టాండ్ లో ఈపాలక వర్గం బోర్ వేయలేదని, మంచినీళ్ళ బావికి ఎలాంటి పనులు చేయలేదని ముక్తకంఠంతో ఆమెకు తేల్చి చెప్పారు. కానీ ఆ పనులపై లక్షలాది రూపాయల నిధులు డ్రా చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. విచారణ అధికారిణి కనకదుర్గ ప్రజా క్షేత్రంలో రుజువైన నిధుల దుర్వినియోగాన్ని కూడా కప్పిపుచ్చారు. చేయని పనులకు దొంగ బిల్లులు, రికార్డుల సమర్పణను ఆమె సమర్ధించారు. ఇట్టి విషయమై అదే గ్రామస్తుడు చుక్క గంగారెడ్డి డిఎల్ పివో కనకదుర్గ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి సస్పెండ్ చేయాలని కోరారు. అలాగే తప్పుడు, దొంగ రికార్డులు సృష్టించారనే అభియోగంతో ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ అధికారి వివేకానంద్ పై కూడా పిర్యాదు చేసి ఆయన పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఇక మరోసారి పలు పిర్యాదుల మేరకు బుగ్గారం జీపీ నిధుల దుర్వినియోగంపై మూడోసారి విచారణ స్థానికేతర అధికారి అయిన మెట్ పల్లి డిఎల్ పివో శ్రీనివాస్ 2023 మార్చ్ 14న చేపట్టారు. ఈ విచారణ నివేదికలో గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా 2014 నుండి 2017-18 వరకు కాష్ బుక్ రికార్డులు ఇవ్వలేదని, ఆయనను వివరణ కోరగా మూడు రోజులలో రికార్డులు సమర్పించ గలనని వాంగ్మూలం సమర్పించినట్లు నివేదికలో పేర్కన్నారు. ఇప్పటి వరకు రికార్డులు ఇవ్వకపోతే బుగ్గారం గ్రామ పంచాయతీ పాలకవర్గం గానీ, అధికారులు గానీ, ఉన్నతాధికారులు గానీ, ఆడిట్ అధికారులు గానీ ఇంతవరకు ఎందుకు స్పందించలేదని, చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని బుగ్గారం వాసులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. నిధుల దుర్వినియోగాన్ని కప్పిపుచ్చిన డిఎల్ పివో కనకదుర్గ ను, తప్పుడు, దొంగ ఎంబి రికార్డులు సృష్టించిన ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ అధికారి వివేకానంద్ లను, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ ప్రజాప్రతినిధులను కాపాడెందుకే తాజాగా రికార్డుల మాయాజాలం ప్రస్తావన తీసుకొచ్చి గత పంచాయతీ కార్యదర్శి మీదకు నెట్టేసే ప్రయత్నం చేస్తున్నట్లు బుగ్గారం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల తప్పుడు నివేదికలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా 2014 నుండి 2017-18 రికార్డులు ఎక్కడ ఉన్నాయో...? వెంటనే దొరుకబట్టి, సరిగా లెక్కలు తేల్చి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారందరిపై, అందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికార యంత్రాంగం ను బుగ్గారం ప్రజలు కోరుతున్నారు.

# హుజురాబాద్ బిఆర్ఎస్ ఎంఎల్ఏ టికెట్ పొనగంటి మల్లయ్య కు ఇవ్వాలి

### -వీణవంక మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవ తీర్మానం



**జమ్మికుంట ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో హుజురాబాద్ నియోజకవర్గం లో రాజకీయం వేడెక్కింది, ఎవరికీ వారు తమ బల, బలాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పనిలో ఉన్నారు. ఇప్పుడు జమ్మికుంట మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినటువంటి పొనగంటి మల్లయ్యకు బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ టికెట్ ఇవ్వాలని తమ అభిప్రాయం న్ని గత రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో చెప్పిన విషయం విధితమే. ఐతే మల్లయ్య కి మద్దత్తుగా వీణవంక మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పురంశెట్టి చేరాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాలనుండి రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు, మృధుస్వభావి, సౌమ్యులు, స్నేహశీలి, పేదల పక్షపాతి మున్నూరుకాపు ముద్దుబిడ్డ అయినా పొనగంటి మల్లయ్య కి బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ టికెట్ ఇవ్వాలని అన్నారు. ఎందుకంటే హుజురాబాద్ నియోజకవర్గంలో మున్నూరుకాపు కులస్తులు దాదాపు ముప్పై వేల మంది ఉంటారని ఈసారి తప్పకుండ మాకు అవకాశం కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి అధిష్టానంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు మ్యాక వీరన్న, వివిధ గ్రామాల అధ్యక్షులు గంధం సదానందం, మ్యాక సంపత్, పురంశెట్టి తిరుపతి, పి. శంకర్, ఆకుల శ్రీనివాస్, మ్యాక శ్రీనివాస్, కుల పెద్దలు పాల్గొన్నారు.



అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జాతీయ రాష్ట్ర శాఖ వారి ఉలి, బాడిష ఉద్యమం పిలుపుమేరకు జిల్లా శాఖ వారి బాధలు, అవసరాలు, బాధితులు, గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేసిన అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ సభ్యులు.

## డీడీఎన్ అర్చకులకు గృహలక్ష్మీ పథకం వర్తింపచేయాలి



**కోరుట్ల టౌన్ ఆగస్టు 11 (ప్రజామంటలు)**
తెలంగాణ రాష్ట్రంలో ధూప, దీప, నైవేద్య అర్చకులకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్థలాలలో వారు ఇండ్లు కట్టుకునేలా ఈ పథకాన్ని వర్తింప చేయాలని పంచాయతీరాజ్ శాఖ మాత్యులుగా గ్రామ ప్రాంతాల్లో ఉన్న మండల పంచాయతీలో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శులకు సర్పంచ్లకు ఎంపీపీలకు ఎంపీడీవోలకు భూమి ఉన్నటువంటి ధూప దీప నైవేద్య అర్చకులకు గృహ నిర్మాణం కొరకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపచేసేలా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఈరోజు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది దీనికి వారు సానుకూలంగా స్పందించి రాష్ట్ర పంచాయతీ శాఖ కమిషనర్ కు తన ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్





**ఎల్కతుర్తి ఆగస్టు 11 (ప్రజామంటలు)**
ఎల్కతుర్తి మండలము జీలుగుల గ్రామానికి చెందిన పెద్ది రాజిరెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుమారులు ఇద్దరు పెద్ద కుమారుడు పెద్ది రామ్ రెడ్డి చిన్న కుమారుడు పెద్ది శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని వేడుకుంటున్నాను కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చిన హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ విరితోపాటు హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ తంగెళ్లపల్లి ప్రవీణ్ కుమార్, రావుల ప్రదీప్, వేముల శ్రీనివాస్, తంగెళ్ల పల్లి జంపయ్య, బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు కార్యకర్తలు యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో ఓటర్ నమోదు కేంద్రం



**సికింద్రాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు జ్ఞాని ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వందలాది మంది 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం తమ దరఖాస్తులను సమర్పించారు.
అలాగే మార్పులు, చేర్పుల కోసం అప్లికేషన్లు అందచేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ (లడ్డూ), రాహుల్, అజ్గర్ హుస్సేన్, శ్రీకాంత్, షిండే పాల్గొన్నారు.

# ఏం సాధించారని అనుకోవాలి..!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఏం సాధించారంటే....ఏమీ లేదనే చెప్పాలి. అధికార, విపక్షం పరస్పరం దుమ్మెత్తి పోసుకున్నారు. ఎవరికి వారు తామే పైచేయి సాధించామని చంకలు గుద్దుకుంటున్నారు. అధికార పక్షాన్ని నిలదీసామని విపక్ష సభ్యుల..విపక్షానికి దిమ్మదిరిగేలా మోడీ సమాధానం ఇచ్చారని అధికార పక్షం చెప్పుకోవడానికి మాత్రమే ఈ సమావేశాలు పనికి వచ్చాయి. యధావిధిగానే ప్రజలు ఇదంతా తమకు సంబంధం లేని వ్యవహారంగా చూస్తూ ఉండిపోయారు. నిజానికి మణిపూర్ హింసాకాండ దేశాన్ని వేడెక్కించింది. రాష్ట్రం తగలబడిపోతుంటే మోదీ సర్కార్ ఏం చేస్తోందని విపక్షాలు నినదించాయి. ఓ వారం పదిరోజులు ఫలానా రూల్ కిందనే చర్చ చేయాలని చెప్పి కాలయాపన చేశారు. అలా మణిపూర్ వ్యవహారం వెనక్కి పోయింది. నిజానికి మణిపూర్‌లో ఏం జరిగిందో కూలంకషంగా సభ ముందు పెట్టడంలో విపక్షాలు పూర్తిగా విఫలం అయ్యాయి. ఈ క్రమంలో దాన్ని వదిలేసి. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. మోదీ పార్లమెంట్‌కి వచ్చి మణిపూర్‌పై మాట్లాడాలని డిమాండ్ చేశాయి. సంఖ్యాపరంగా చూస్తే ఈ తీర్మానంతో అధికార ఎన్డీఎకు వచ్చిన నష్టమేమీ లేదు. ఎలాగో ఇది వీగిపోతుందని విపక్షాలకూ తెలుసు. కానీ...మణిపూర్ లో హింసకు మోదీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని చెప్పేందుకు ఈ అస్త్రాన్ని ప్రయోగించినా..అది పనిచేయలేదనే చెప్పాలి. గట్టిగా విషయం చెప్పే బదులు ఆక్రోశంతో సమస్యన పక్కదారి పట్టేలా చేశారు. రాహుల్ ఆక్రోశమే ఇందుకు నిదర్శనం. ఆయనలో ఆవేశం తప్ప విషయం కానరాలేదు. తన ప్రసంగం కాగానే లోక్‌సభ నుంచి బయటకు వెళ్లడంతో నాన్ సీరియస్‌నెస్ కనిపించింది. మొత్తంగా దీనిపై చర్చ ముగిసిందనిపించారు. తీర్మానం కూడా వీగిపోయిందని ప్రకటించారు. కనీసం ఓటింగ్ సమయంలో సభలో ఉండాలన్న ఇంగితాన్ని కూడా విపక్షాలు ప్రదర్శించ లేదు. ఈ అవిశ్వాస తీర్మానంతో విపక్షాలు ఏం సాధించాయన్నది వారికి కూడా పెద్దగా పట్టింపు లేదన్నది అర్థం అయిపోయింది. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం తిరిగి రావడం, ఆయన సభలో రీ ఎంట్రీ ఇవ్వడం అన్నది ఈ సభలో జరిగిందని చెప్పుకోవాలి. రాహుల్ హుందాగా సమస్యను ప్రస్తావిస్తారని అంతా భావించారు. రాహుల్ కాస్త దూకుడు పెంచాడనుకున్నా అందులో పసలేదని తేలిపోయింది. ఆయన దూకుడు తమకే నష్టం చేస్తుందని ఊహించలేక పోయారు. మణిపూర్‌తో భరతమాతను హత్య చేశారని చేసిన వ్యాఖ్యలు...బీజేపీకి వెయ్యేను గుల బలాన్నిచ్చింది. సహజంగానే జాతీయ వాదాన్ని వినిపించే కాషాయ పార్టీకి ఈ కామెంట్స్ మరింతగా కలసి వచ్చాయి. ఇదిలావుంటే ప్రధాని మోడీ కూడా హుందా కోల్పోయారు. చిల్లరగా మాట్లాడి నట్లుగా కనిపించింది. విపక్షంపై దుమ్మెత్తి పోయడానికి ఇంతగా దిగజారాల్సిన అవసరం లేదు. హుందాగా సమస్యలకు సమాధానం చెప్పివుంటే బాగుండేది. పదేపదే కాంగ్రెస్‌ను, వారసత్వ రాజకీయాలను ప్రస్తావించడం.. నిందించడం అవసరమా అన్నది ఇకముందయినా గుర్తించాలి. అవిశ్వాస తీర్మానం మాకు కలిసొ చ్చిందని ప్రధాని మోదీ చేసన ప్రకటన అధికార పక్షంలో ఉత్సాహం నింపి ఉండవచ్చు. విపక్షాలకు చురకలు అంటిస్తూనే దేశ ప్రజలు తమకు పూర్తి మద్దతునిస్తున్నారని తనకుతాను ప్రకటించుకున్నారు. అవిశ్వాసం ప్రవేశపెట్టిన ప్రతిసారీ తాము గెలుస్తున్నామని చెప్పినంత మాత్రాన ఓడిపోనట్లు కాదు. సభలో బలం ఉందన్న విషయం సామాన్యులకు తెలుసు. సంఖ్యాపరంగా ఎలాగూ గెలుస్తారు. విపక్ష కూటమి ఎంపీలు వాకౌట్ చేసేంత వరకూ వేచిచూసి ..ఆ తరవాత మణిపూర్‌పై మాట్లాడారు ప్రధాని. ఇది కూడా వ్యూహంలో భాగం అయివుంటుంది.రాహుల్ గాంధీ కాసేపటి వరకూ ఉన్నప్పటికీ ఆ తరవాత సభ నుంచి వాకౌట్ చేశారు. ఎన్డీఏకి ఎదురెళ్లడానికి కాంగ్రెస్ బీజేపీ వ్యతిరేక పార్టీలను కూడగడుతోంది. ఈ కూటమికి పునాది కాంగ్రెస్ అని అందరికీ తెలిసిన విషయమే. అందుకే...ఆ పునాదినే కదిలించారు ప్రధాని మోదీ. యూపీఏకి అంతిమ సంస్కారం చేశారని సెటైర్లు వేయడమూ అందులో భాగమే. పైగా...అవినీతి పార్టీలన్నీ కలిసి ఇండియా అని పేరు పెట్టుకుని ఇండియాని ముక్కలు చేశారని మరోసారి జాతీయవాద అస్త్రాన్ని ప్రయోగించారు. మొత్తంగా అవిశ్వాస తీర్మానంతో ఇండియా కూటమి తమకు తాము పరువు తీసుకుంది. మణిపూర్‌పై గట్టిగా పోరాడలేదు. దీనిని బట్టి విపక్ష సభ్యుల్లో సమస్యలపై అవగాహన లేదని,పెద్దగా కసరత్తు చేయలేదని భావించాలి. పార్లమెంట్‌ని దాదాపు 20 రోజులుగా మణిపూర్ అంశం కుదిపేసినట్లుగా కనిపించి నా.. ప్రధాని ప్రసంగంతో దానికున్న తీవ్రతను చల్లార్చారు. ప్రధాని మోదీ కూడా మణిపూర్ హింసాకాండపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే అక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని ప్రకటించారు.

దేశ ప్రజలంతా మణిపూర్ మహిళలకు అండగా ఉంటుందనీ భరోసా ఇచ్చారు. అమిత్ షా ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను సమీక్షిస్తున్నారనీ చెప్పారు. అయితే... తెగల మధ్య విద్వేషాలను తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పలేక పోయారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ అల్లర్లకు కాంగ్రెసే కారణమని గతాన్ని తవ్వి తీసిన ప్రధాని మోడీ మరోమారు కాంగ్రెస్‌ను దూషించారు. తాను ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు 50 సార్లు పర్యటించానని చెప్పిన ప్రధాని మోదీ... త్వరలోనే ఆ రాష్ట్రాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి ముందుకెళ్తాయని ధీమా వ్యక్తం చేశారు.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....**

-ఎడిటర్

# కష్టాలకు పరమార్థం...



ఒకరోజు ఎనిమిదవ తరగతి విజ్ఞాన శాస్త్రం తరగతి లో టీచర్ వచ్చి బల్లపై ఒక సీతాకోక చిలుక యొక్క గుడ్డు వుంచి " కొద్ది నిమిషాల్లో ఈ గుడ్డును పగల కొట్టుకుని బయటకు వస్తుంది. ఈ అంశాన్ని మీరు ఎంతో సూక్ష్మ దృష్టితో పరిశీలించాలి. అయితే ఎవ్వరూ కూడా ఈ ప్రక్రియలో కలుగ జెసుకోవద్దు. ఎంతో సహజంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ఎన్నో విలువైన విషయాలు మనం నేర్చుకోవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయారు.

విద్యార్థులందరూ ఆ టేబుల్ చుట్టూ చేరి ఎంతో ఆసక్తితో ఆ చిన్న గుడ్డు వంక చూడసాగారు.

కొద్ది నిమిషాల తర్వాత ఆ గుడ్డు పై పగుళ్ళు ఏర్పడి అందులో నుండి ఒక చిన్న జీవి బయటకు వచ్చేందుకు విశ్వ ప్రయత్నం చేయసాగింది. అది బయటకు వచ్చేందుకు సర్వ శక్తులూ ఒడ్డసాగింది. తన శరీరాన్ని బయటకు తీసుకువచ్చే ఆ ప్రయత్నంలో చిన్నగా శబ్దాలు చేస్తోంది. ఆ శబ్దాలు విన్నవారికి ఆ చిన్న జీవి పడుతున్న కష్టం అర్థమై కళ్ళు చెమర్చాయి.

కొంత సేపయ్యాక దాని శరీరంలో సగం మాత్రమే గుడ్డు బయటకు వచ్చింది. మిగతా శరీరం బయటకు తెచ్చేందుకు అదే పడే కష్టం వర్ణించడానికి ఎవ్వరికీ మాటలు చాలడం లేదు. దానిని అలాగే వదిలేస్తే ఆ బాధకు ఓర్వలేక అది చచ్చిపోతుందనిపించింది అక్కడ వున్న విద్యార్థులకు.

అందబ్బూ ఎలాగైనా ఆ చిన్న జీవి పడే కష్టానికి తమ వంతు సాయం చేయాలనుకున్నారు.

ఒక విద్యార్థి ధైర్యం చేసి ముందుకు వచ్చి నెమ్మదిగా ఆ గుడ్డు పగుళ్ళ మధ్య గోళ్ళను వుంచి రెండు భాగాల మధ్య దూరం పెంచాడు. అంతటితో ఆ గుడ్డు రెండు భాగాలుగా విడిపోయింది. అందులో నుండి సీతాకోకచిలుక సురక్షితంగా బయటపడింది. అయితే అందరూ ఊహించని మరొక ఘటన అక్కడ జరిగింది. గుడ్డులో నుండి సురక్షితంగా బయటపడ్డ సీతాకోకచిలుక వెంటనే గిల గిల కొట్టుకొని ప్రాణాలు వదిలేసింది. దానితో విధ్యార్థులందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగింది. ఆ సీతాకోకచిలుక ఎలా చనిపోయిందో , అందుకు గల కారణాలేమిటో ఎంత ఆలోచించిన వారికి అంతుపట్టలేదు.

అప్పుడే క్లాసు లోకి ప్రవేశించిన టీచర్ అసలు విషయం తెలుసుకొని విద్యార్థులకు ఇలా చెప్పారు.

గుడ్డు నుండి బయటకు రావడానికి ఆ చిన్న సీతాకోకచిలుక చేసే పోరాటం నిజానికి దాని రెక్కలను అభివృద్ధి చేయడంలో మరియు బలోపేతం చేయడంలో సహాయపడుతుందనేది ప్రకృతి నియమం. సీతాకోకచిలుకకు సహాయం.


చేయడం ద్వారా మీరు సీతాకోకచిలుకను దాని పోరాటం నుండి దూరం చేసారు కాబట్టే సీతాకోకచిలుక మరణించింది. ఆ గుడ్డు నుండి బయటపడేందుకు ఆ చిన్న సీతాకోకచిలుక చేసిన ఒంటరి పోరాటమే దానికి శ్రీరామరక్ష.

అది పుట్టినప్పుడే ఎంతగా కష్టపడితే దానికి అంత మంచి శక్తి ఒనగూడుతుంది. అదే విధంగా మనకూ కష్టాలు అనేవి మనల్ని మానసికంగా, శారీరకంగా ధృఢపరచేందుకే ప్రకృతి ఇస్తుంది. కష్టాలు, సమస్యలు వచ్చినప్పుడు అధైర్య పడిపోకుండా ధైర్యంగా వాటికి ఎదురొడ్డి నిలబడితే అవే తోకముడుచుకొని పారిపోతాయి. వాటికి ఎంత భయపడితే మనం అంతగా కృంగిపోతాము. కాబట్టి కష్టాలను, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధం అవ్వండి. ఆ సీతాకోక చిలుకలా సమస్యలు, కష్టాలు అనే ఆ చిన్న , ఇరుకైన గుడ్డు నుండి ధైర్యంగా పోరాడుతూ సురక్షితంగా, బయటపడి జీవిత పోరాటంలో విజేతగా నిలవండి.

**సి. హెచ్.ప్రతాప్ – హైదరాబాద్ 98808 51898**

# పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి

## ఆగస్టు 12... జాతీయ గ్రంథాలయ దినోత్సవం



Dr. Shiyali Ramamrita Ranganathan (1892-1972)

భారత దేశంలో అకడమిక్ లైబ్రరీలతోపాటు, పబ్లిక్ లైబ్రరీలలో అభివృద్ధికి, గ్రంథాలయ వ్యవస్థ వికాసానికి విశేషంగా కృషి చేసిన ఎస్.ఆర్ రంగనాథన్ పుట్టినరోజైన ఆగస్టు 12 జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా ప్రకటించి దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. లెక్కల ప్రొఫెసరైన డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ 1923లో మద్రాసు యూనివర్సిటీలో లైబ్రేరియన్ గా చేరాడు. తనకు దొరికిన ఈ అవకాశాన్ని మలుచుకొని అనుకూలంగా వ్యవస్థకు సంబంధించిన ప్రపంచ వ్యాప్త ధోరణులను పరిశీలించి, 1924లో క్లాసిఫికేషన్, 1933లో గ్రంథాలయ కేటలాగుల్ని తయారు చేయుడానికి ఒక కొత్త కోడ్ ను రూపొందించాడు. కోలన్ క్లాసిఫికేషన్ అని పిలిచే ఈ వర్గీకరణ పద్ధతిని దేశంలోని అనేక గ్రంథాలయాలు అనుసరి స్తున్నాయి. పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో బాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం. జాతీయ గ్రంథాలయ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో, ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారు మ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవే లేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలం లోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణం గానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', 'భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భ ంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హే తువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సంద ర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళా రు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కతి వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి...వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకు లు నిత్యం దర్శనాలుగా ఉ ఒడడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్ర త్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయాలను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పిల్లల లోపఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.


రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# అల్మోరా చూసొద్దామా..!



హిమాలయ శ్రేణిలోని కుమావోన్ కొండల దక్షిణ అంచున ఉన్న అల్మోరా ఉత్తరాఖండ్‌లోని మరో అందమైన పర్యాటక ప్రదేశం. ఈ పట్టణం గుర్రపు జీను ఆకారంలో ఉన్న కొండపై విస్తరించి ఉంది, ఇది పైన్ మరియు ఫిర్ చెట్లతో కూడిన దట్టమైన అడవులతో చుట్టుముట్టబడి ఉంది మరియు కోషి (కౌశికి) మరియు సుయల్ (సల్మలే) వంటి నదులచే సస్యశ్యామలం చేయబడింది. అల్మోరా అదే పేరుతో ఉన్న జిల్లాకు జిల్లా ప్రధాన కార్యాలయం మరియు దాని సుందరమైన ప్రకృతి దృశ్యం, గొప్ప సాంస్కృతిక వారసత్వం, ప్రత్యేకమైన హస్తకళ మరియు రుచికరమైన వంటకాలకు ప్రసిద్ధి చెందింది. ఈ పట్టణం పెద్ద సంఖ్యలో మరియు భక్తులను ఆకర్షిస్తున్న ఆలయాలకు కూడా ప్రసిద్ధి చెందింది. కుమావోన్ ప్రాంతంలోని అనేక హిల్ స్టేషన్‌లకు అద్భుతమైన స్థావరంగా పరిగణించబడుతున్న అల్మోరాలో బిజీ మార్కెట్‌లు, సంస్కృతి యొక్క మెలన్జ్ మరియు ఆచరణాత్మకంగా ప్రతిదీ ఆవరించే ప్రశాంతత ఉన్నాయి.

స్వామి వివేకానంద అల్మోరాలో గడిపారని మరియు దాని నిశ్శబ్ద కొండలపై ధ్యానం చేస్తూ గడిపారని నమ్ముతారు. అయితే నేటి అల్మోరా, ప్రశాంతమైన శివారు ప్రాంతాలు మరియు ఉత్కంఠభరితమైన దృశ్యాలతో సందడిగా ఉండే పట్టణం. కాసర్ దేవి, చిట్టై గోలు దేవ్ మరియు నందా దేవి ఆలయంలో పొందే మనశ్శాంతిని మరెక్కడా పోల్చలేము, అందుకే సుదూర ప్రాంతాల నుండి భక్తులు ఈ యాత్రా స్థలాలకు తరలివస్తారు. అల్మోరాలో సందర్శించడానికి ఉత్తమ స్థలాలు. ఇది కాకుండా, ప్రసిద్ధ లాలా బజార్ కొన్ని పురాతన కట్టడాలను చూసే ప్రదేశంబీ ఇక్కడ ఉన్న ఇళ్ళు మరియు దుకాణాలు నిజంగా పట్టణం యొక్క మోటైన శోభను పెంచుతాయి. అల్మోరా నుండి కొద్ది దూరంలో, రాతి యుగం నాటి గుహ చిత్రాలను ఫూలసీమ (4 కి.మీ), ఫర్కనౌలి మరియు లఖుదియార్ (20 కి.మీ) వద్ద చూడవచ్చు. అయితే, బ్రైట్ ఎండ్ కార్నర్ (2 కి.మీ.) వద్ద, ఉత్తమ సూర్యాస్తమయం మరియు సూర్యోదయ వీక్షణలను చూడవచ్చు. అల్మోరా దాని ప్రామాణికమైన స్వీట్‌లు, బల్మితై మరియు సింగోరీలకు కూడా ప్రసిద్ధి చెందింది మరియు సాంప్రదాయ ఐపాన్ కళతో పాటు అంగోరా వస్త్రాలు మరియు రాగి పాత్రలకు ఇది ఒక ముఖ్యమైన ప్రదేశం. జిల్లాగా, అల్మోరా కౌసని, రాణిఖెత్, బిన్సర్ మరియు ద్వారహత్ వంటి అందమైన గమ్యస్థానాలను అందిస్తుంది, ఇవి వేసవి మరియు శీతాకాల సెలవులకు అనువైనవి. అల్మోరా నుండి 36 కి.మీ దూరంలో ఉన్న జగేశ్వర్, దాని పవిత్ర హిందూ దేవాలయాలు మరియు అందమైన ప్రకృతి దృశ్యాలకు ప్రసిద్ధి చెందింది. ఇది కాకుండా, పట్టణం నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న కతర్మాల్ ఖచ్చితంగా జిల్లాలో తప్పక సందర్శించాలి. ఒడిషాలోని కోణార్క్‌లోని సూర్య దేవాలయం నమూనాలో నిర్మించబడిన ఈ ఆలయం గొప్ప వాస్తుశిల్పం మరియు చరిత్రను కలిగి ఉంది. అల్మోరా మరియు రాణిఖెట్ మధ్య ఉన్న సిత్లాఖెట్ ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రదేశం, ఇది సుందరమైన ప్రకృతి దృశ్యం, విచిత్రమైన వాతావరణం, పండ్ల తోటలు మరియు హిమాలయ శిఖరాల దవడ దృశ్యాలను కనువిందు చేస్తుంది. ఈ ప్రదేశం క్యాంపింగ్‌కు కూడా అనువైనది. అల్మోరా ఉత్తరాఖండ్‌లో విహారయాత్రను ఆస్వాదించడానికి సరైన ప్రదేశం, ఎందుకంటే ఇది సరైన ప్రకృతి సమ్మేళనాన్ని, ఆధునిక సౌకర్యాలను అందిస్తుంది, మోటైన ఆకర్షణ మరియు వెచ్చని ఆతిథ్యం. టూర్ మై ఇండియా అల్మోరా ట్రావెల్ గైడ్‌ను అందజేస్తుంది, ఇది నగరం మరియు చుట్టుపక్కల వ్యవస్థీకృత పర్యటనను ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది. సందర్శించాల్సిన ప్రదేశాలు, చేయవలసినవి మరియు షాపింగ్ చేయవలసినవి, తినవలసిన ప్రదేశాలు మరియు ఎలా చేరుకోవాలో స్పష్టంగా అందించబడిన పూర్తి సమాచారం ఇక్కడ ఉంది. అల్మోరాలోని వైవిధ్యమైన హాలిడే ప్యాకేజీల సమాచారం కూడా విడదీయబడింది, తద్వారా ఒకరు తనకు తానుగా ఉత్తమమైనదాన్ని ఎంచుకోవచ్చు.



## మదర్ తెరిసా జాతీయ సేవారత్న పురస్కారం అందుకున్న హనుమల్ల జయశ్రీ



హైదరాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

కోఠి తిలక్ రోడ్ లో ఉన్న డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం లో ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా సేవా సమితి జాతీయ సేవా రత్న పురస్కారాలు -2023 కు గాను నన్ను ఉత్తమ సేవకురాలు బెస్ట్ కౌన్సిలర్ గా ఎంపిక చేయడం జరిగింది. ఈ సంస్థ పౌండర్ చైర్మన్ తంగిరాల ఇర్మియ, గౌరవ సలహాదారుడు రచయిత అభిరామ్ మాట్లాడుతూ.... ఈ అవార్డ్ ను రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసిన వాళ్ళను ఎంపిక చేయడం జరిగిందని అని అన్నారు. అందులో భాగంగానే జగిత్యాల కు చెందిన హనుమండ్ల.జయశ్రీ ని ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటి వరకు ఇండిపెండెంట్ కౌన్సిలర్ గా కొనసాగుతూ ఒకే ఒక్కరు ప్రజల పక్షాన ఆమె పోరాడుతుంది అది మేము సోషల్ మీడియాలో మరియు వివిధ దిన పత్రికలలో గుర్తించి అనుమల్ల జయశ్రీ కి మదర్ థెరిస్సా సేవ సమితి 17 వ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ సేవ రత్న పురస్కారం ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రముఖులు మరియు అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## వెంకిర్యాల పాఠశాలకు వైటెక్ సంస్థ వాటర్ ప్యూరిఫయర్ అందజేత



జనగామ ఆగస్టు 11 (ప్రజామంటలు)

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ఉద్దేశంతో వైటెక్ సిస్టం ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులు గత 13 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం సేవా భావంతో 80 వేల విలువగల 500 లీటర్ల వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రాథమిక పాఠశాల వెంకిర్యాలకు అందించారు. జనగామ మండలం వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో దూడల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విద్యా కమిటీ చైర్మన్ తాళ్లపల్లి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్గంలో పయనించి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం ప్రతి సంవత్సరం అందించడం కోసం సిద్ధంగా ఉన్నామని సంస్థ ప్రతినిధి జొన్నల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ డైరెక్టర్ సంజీవయ్య విభూతి, అసోసియేట్ డైరెక్టర్ మునిరత్నం, గంగాధర్, అశ్విన్, మనీష్ ప్రేరణ, శివ, చైతన్య, రశ్మి, ప్రసాద్ రెడ్డి, ప్రమోద్, స్పందన, వినోద్, ప్రీతి పాఠశాల ఉపాధ్యాయులు లలిత, విద్యారాణి, స్రవంతి, జగదాంబ, ఆయాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి దేవస్థానంలో మంత్రి ఈశ్వర్ ప్రత్యేక పూజలు



ధర్మపురి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అంతర్గత శ్రీ రామ లింగేశ్వర ఆలయ ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు, అభిషేకం, శ్రీరామ లింగేశ్వరునికి మహా రుద్రాభిషేకం, అనంతరం హోమశాలలో రుద్ర హోమం, చండీ హోమం, ఆ తర్వాత కళ్యాణ వేదిక పై శ్రీ సత్య నారాయణ వ్రతం కార్యక్రమాలలో సతీ సమేతంగా పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీ యోగానంద నరసింహ ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందేలా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే సత్సంకల్పంతో ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలలో పాల్గొన్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు ప్రసాదించేలా స్వామి స్థానిక దైవాలను ప్రార్థించినట్లు మంత్రి ఈశ్వర్ తెలిపారు. దేవస్తానం పక్షాన ఈఓ శ్రీనివాస్ సంకటాల, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య, సభ్యులు మంత్రి ఈశ్వర్, స్నేహలత దంపతులను సన్మానింపగా, వేద పండితులు అర్చకులు ఆశీర్వదించారు. కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, రైతు కమిటీ అధ్యక్షులు భీమయ్య, మల్లేశం, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చక పురోహితులు బొజ్జా సంతోష్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్ మొగిలి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# యువతకు స్వశక్తి పై విశ్వాసం ఉండాలి




జనగామ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

ప్రస్తుత పోటీ ప్రపంచంలో నేటి యువతకు చేయూత నిస్తున్న లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ యువజన విభాగం లియో క్లబ్ లక్ష్యాలను యువ విద్యార్థులు అవగాహన చేసుకొని ముందుకు సాగాలని లయన్స్ నాయకులు ఉద్బోధించారు. శనివారం జరుగనున్న అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఏ.బి.వి. డిగ్రీ కళాశాలలో లియో క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన సదస్సుకు లియో జిల్లా కోఆర్డినేటర్ డా. గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వక్తలు విద్యార్థులు తమ లక్ష్యాల నిర్దేశం తో పాటు దేశ రక్షణ, సమాజ హితం, మన సంస్కృతి, ఆచార వ్యవహారాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువకులకు అన్నిటి కంటే ముందుగా తమ స్వశక్తి పై విశ్వాసం ఉండాలని, పుస్తక పఠనం అలవాటు ఉన్న వారు ఏ రంగంలనైనా రానించ గలరని అంటూ ప్రతి విద్యార్థి తప్పని సరిగా కళాశాల గ్రంధాలయం లో ఉన్న అన్ని పుస్తకాలు చదివే ప్రయత్నం చేయాలని అన్నారు. తదుపరి పర్యావరణ పరిరక్షణ అర్థం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో పూర్వ జిల్లా గవర్నర్, కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ కాసం అంజయ్య, ప్రిన్సిపాల్ నరసయ్య, నేటి ప్రధాన వక్త చంద్రగిరి ప్రసాద్, కల్నల్ డా. బిక్షపతి, డా. ప్రీతీ దయాల్, రీజియన్ చైర్మన్ ఆర్. విజయ కుమార్, జోన్ ఛైర్మన్ జైన రమేశ్, జిల్లా మార్కెటింగ్. క్రిష్ణ జీవన్ బజాజ్, కళాశాల లియో విభాగం ఫాకల్టీ శ్రీనివాస్, లియో సత్యనారాయణ రాజు, ప్రత్యూష, పావని లు తదితరులు పాల్గొన్నారు.

# చలో కోరుట్ల గోడపత్రికల ఆవిష్కరణ

ఎల్కతుర్తి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

ఎల్కతుర్తి మండలంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా శాఖ లోని పద్మశాలీలు ఎక్కువగా ఉన్నటువంటి సూరారం గ్రామంలోనూ వేముల రవీందర్ మండల అధ్యక్షుని మరియు అల్లి శ్రీహరి మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో చలో కోరుట్ల గోడపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి గోడపత్రికలను ఆవిష్కరించి, కోరుట్ల పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు 13వ తారీకు నాడు బహిరంగ సభ ఉన్నందున తప్పక హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి లందరూ ఏకమై సంఘటితంగా ప్రతి ఒక్కరూ వారి వారి స్థానాల నుండి స్వతంత్రంగా వాహనాల నేర్పరచుకొని పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు హాజరుకావాలని చట్టసభలలో మన జనాభా దామాషా ప్రకారం ప్రతి పార్టీ నుండి పద్మశాలిలకు అధిక మొత్తంలో ఎమ్మెల్యే సీట్లను ఎమ్మెల్సీ లోగాని ఎంపీ సీట్లను గాని ఏ నియోజకవర్గంలో పద్మశాలీలు అధికంగా ఓటు సముదాయం



ఉన్నదో అక్కడి నుండి తప్పకుండా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుడిమల కృష్ణారావు, యూత్ కన్వీనర్ బైరి అజయ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ వలప దాసు శ్యాంసుందర్, మురళీకృష్ణ, దామెర అధ్యక్షులు గాజుల సుధాకర్, గుండేటి సతీష్, మండల యువజన అధ్యక్షులు ఆడెపు నరసింహస్వామి, ఆడెపు వీరస్వామి, గోలి వివేకానంద, దాసరి రత్నాకర్, సుంకనపల్లి రాజు, గబ్బెటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చలో కోరుట్ల కదనభేరి పద్మశాలి రాజకీయ యుద్ధభేరి



భీమదేవరపల్లి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా శాఖ లోని భీమదేవరపల్లి మండలము ముల్కనూర్ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు గోలి రవి, మండల అధ్యక్షుడు దార్న మోహన్ దాస్ గ్రామ శాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో చలో కోరుట్ల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు డా. చంద మల్లయ్య ముఖ్యఅతిథిగా, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, మాజీ అధ్యక్షులు దార్న శ్రీనివాస్ విచ్చేసి గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ%ూ%. పద్మశాలి లందరూ ఏకమై సంఘటితంగా పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు. చట్టసభలలో పద్మశాలిలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుడిమల కృష్ణారావు, యూత్ కన్వీనర్ బైరి అజయ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ వలపదాసు శ్యాంసుందర్, మురళీకృష్ణ, మండల కార్యదర్శి రచ్చ సంపత్, కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు బైరీ బిక్షపతి, ముల్కనూర్ గ్రామ యువజన సంఘం అధ్యక్షులు రాపల్లి రాజు, చిదురాల ఐలయ్య, దిలీప్, సబ్బని రమేష్, లక్ష్మీనరసింహ స్వామి, వడ్డేపల్లి సురేష్, దార్న గణేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జెఎస్ఆర్



భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజామంటలు) :

మండలంలోని ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు ఈశ్వర్ రెడ్డి ఇటీవల మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ నాయకులు, ఆప్తులు ఈశ్వర్ రెడ్డి మృతి బాధాకరం అని, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీ రాజ్ గౌడ్, ఉసకోయిల ప్రకాష్, శ్రీరామోజు శ్రీనివాస్, సంపత్, దొంగల వేణు, మోహన్, అయిత సాయితేజ, రంజిత్, ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వరుణ్, సుకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫల్ మండీ లో బీ.ఆర్.ఎస్. ఆధ్వర్యంలో ఓటర్ నమోదు



సికింద్రాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండీ డివిజన్ లోని శాబాద్ గూడ లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు గరికపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వందలాది మంది కొత్త ఓటర్లు తమ దరఖాస్తులను కేంద్రంలో సమర్పించారు. అలాగే ఓటర్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం పలువురు తమ అప్లికేషన్లను అందచేశారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులతో పాటు ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకునేవారు ఈనెల 14 లోగా తమ దరఖాస్తులను అందచేయాలని గరికపాటి చంద్రశేఖర్ సీతాఫల్ మండీ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీ.ఆర్.ఎస్. నాయకులు అజ్గర్ అలీ, నవీన్ గౌడ్, ఓయూ జీ. రాజు, సమ్ము ఖుషీ, సయ్యద్ సద్దాం పాల్గొన్నారు.

## నేడు నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సదస్సు



సికింద్రాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

ట్రైన్డ్ నర్సెస్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా (టీఎన్ఏఐ) ఆధ్వర్యంలో సికింద్రాబాద్ బోయిగూడలోని రైల్ కళారంగ్ ఆడిటోరియంలో ఈనెల 12వ తేది శనివారం ఉదయం 10 గంటలకు టీఎన్ఏఐ మూడవ ద్వైవార్షిక రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఎమ్పవరింగ్ నర్సింగ్ స్టూడెంట్స్ ప్రోస్పెక్ట్స్ అండ్ ఛాలెంజెస్ అంశంపై నిర్వహించే సదస్సుకు ఫైనాన్స్ అండ్ హెల్త్ మినిస్టర్ తన్నీరు హరీష్‌రావు, పశు సంవర్ధకశాఖ మంత్రి శ్రీనివాసయాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, డీఎంఈ రమేష్‌రెడ్డి టీఎన్ఏఐ సౌత్ రీజీయన్ వైస్ ప్రెసిడెంట్ జేనీకెంప్, నర్సింగ్ డిప్యూటీ డైరక్టర్ విద్యుల్లత, టీఎస్ఎన్ఎంసీ రిజిస్ట్రార్ విద్యావతి, అసోషియేషన్ ప్రతినిధులు ముఖ్యఅతిథులుగా హజరుకానున్నట్లు నిర్వాహకులు రాజేశ్వరి, స్వరాజ్యవాణిలు తెలిపారు. పలు అంశాలపై చర్చించడంతోపాటు ఆటలపోటీల్లో గెలుపొందిన నర్సింగ్ విద్యార్థులకు బహుమతులు అందిస్తారు.

## స్వాతంత్ర దినోత్సవ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్



జగిత్యాల ఆగస్ట్ 11 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లా గడ్డ నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల కు సంబంధించిన భద్రత ఏర్పాట్లను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఖిల్లా అంతా కలియతిరిగి పరిశీలన చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించే పోలీస్ పరేడ్ ను క్రమశిక్షణతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని %=×% ని ఆదేశించారు. ఖిల్లా కి వివిఐపి, విఐపి ావివిధ శాఖల అధికారులు, స్కూల్ విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారని వారికి ఎలాంటి ఇబ్బందులు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతాపరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ వెంకటస్వామి, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఆర్ఐ వేణు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఏఎన్ఎం ల మానవహారం



జగిత్యాల ఆగస్టు 11 (ప్రజామంటలు)

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు తమ సర్వీస్ ను క్రమబద్ధికరించాలని డిమాండ్ చేస్తూ ఏడు రోజులుగా వివిధ రీతుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద జగిత్యాల జిల్లాలోని ఏఎన్ఎం లు మానవహారంగా ఏర్పడి నిరసన చేశారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసిన వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన మాదిరిగా మమ్మల్ని కూడా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 7 రోజులుగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏఐటీయూసి కి అనుబంధంగా కొనసాగుతున్న తెలంగాణ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేస్తామని ఈనెల 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తెలుపాలని లేకుంటే 16 నుండి సమ్మె చేస్తామని మధురిమ హెచ్చరించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడితే హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. మానవహారంలో మధురిమతో పాటు ఎలిజబెత్ రాణి, పద్మ, శిరీష, జమున, శారద, చిలుకమ్మ, నీరజ, స్వరూప, గణిత, రజిత, సరోజ, సౌజన్య, సునీత, జయప్రద, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎమ్మార్వో జగత్ సింగ్ సత్కరించిన ఎల్కతుర్తి మండల సర్పంచులు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
ఎల్కతుర్తి మండలంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో జగత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి చాలుతో సత్కరించి నా ఎల్కతుర్తి మండల సర్పంచులు ఇందులో ముఖ్య అతిథులుగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, కొమ్మిడి నిరంజన్ రెడ్డి, సురేష్ రెడ్డి, రజిత దేవేందర్ రావు, సాంబమూర్తి, రమాప్రసాద్, అనిత రాజు, మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినారు.

## మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక చేయూత అందించిన కర్ణకంటి మంజులా రెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**
మహనీయుల విగ్రహాల ఏర్పాటులో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి 20 వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ూ%. మహనీయుల చరిత్ర, వారి మార్గదర్శకత్వం, నేటి తరానికి స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమురయ్య, నాయకులు నాగరాజు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మంజుల రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఛలో ఇందిరాపార్కు మహాధర్నాను సక్సెస్ చేద్దాం

**సికింద్రాబాద్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు)**



అర్హులైన నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయుల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా ఈ దర్నా కార్యక్రమంలో పాల్గొని, నిరంకుశ బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల శక్తిని, ఆగ్రహాన్ని చూపెట్టలన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ లకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, అటు కేంద్రంలో ఎలాగు గెలిచేది బీజేపీ ప్రభుత్వం కాబట్టి, రాష్ట్రంలో అదే సర్కారు ను అంతా కలసి తెచ్చుకోవాలన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజామంటలు)**
ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో కళాకారుడు మాడుగుల భాను ప్రసాద్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాడుగుల స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పోగుల లక్ష్మీరాజం ను హత్య చేసిన నిందితుల అరెస్ట్ చూపుతున్న జిల్లా ఎస్పీ భాస్కర్





**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 11 (ప్రజామంటలు )**
కోరుట్ల పట్టణంలో తేదీ: 08-08-2023న ఉదయం 9 గంటల ప్రాంతంలో అందరూ చూస్తుండగా కార్గిల్ చౌరస్తా కి ఎదురుగా ఉన్నటువంటి శంకర్ టీ స్టాల్ నందు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ముఖానికి మాస్క్ ధరించి టీ తాగడానికి వచ్చిన స్థానిక కోరుట్ల కౌన్సిలర్ భర్త లక్ష్మీరాజంపై కత్తులతో ఒక్కసారిగా దాడి చేసి మోటార్ సైకిల్ పై పారిపోయిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ భాస్కర్ మరియు డీఎస్పీ రవీందర్ లు ఈ హత్య వివరాలు తెలుపుతూ గాయాల పాలైన లక్ష్మీరాజంను కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అదే రోజు దాదాపు 11:00గంటల ప్రాంతంలో గంటలకు లక్ష్మీ రాజం చనిపోయినాడని తెలిపారు. మృతుని భార్య పోగుల ఉమారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విత్తనాల నాగరాజు అతని తమ్ముడు త్రిమూర్తులు, పిల్లి సత్యనారాయణ, కాసుల వంశీ అను నలుగురు వ్యక్తులపై కోరుట్ల పిఎస్ లో కేసు నమోదు చేశారు. అట్టి కేసును చేదించడానికి జగిత్యాల ఎస్పి ఆదేశానుసారం మెట్పల్లి డిఎస్పి ఆధ్వర్యంలో ఇద్దరు సిఐ లు, 5గురు ఎస్ఐ లతో 7 బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తుండగా ఈరోజు ఉదయం దాదాపు 04:00 సమయంలో విత్తనాల నాగరాజు యొక్క కారులో పారిపోతున్న విత్తనాల నాగరాజు, విశాల్, వంశీ, మధు, దీపక్ ఏ సిద్దులను అదుపులో తీసుకొని విచారించగా హత్య చేయడానికి గల కారణాలు మరియు హత్యకు వాడిన ఆయుధాల గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది. విత్తనాల నాగరాజు అతని తమ్ముడు త్రిమూర్తి, పిల్లి సత్యనారాయణ, వంశీ, విశాల్, మధుమోహన్, దీపక్ ఏ సిద్ధు, ప్రభాస్ లు మొత్తం ఎనిమిది మంది కలిసి భూదందా మరియు ల్యాండ్ సెటిల్మెంటులలో ప్రజలకు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భయం కలిగించి ల్యాండ్ సెటిల్మెంట్లు చేయాలని నిర్ణయానికి వచ్చారు. అందుకు పట్టణంలో పేరున్న వ్యక్తిని అందరూ చూస్తుండగా రోడ్ మీద చంపినట్లైతే ప్రజలలో నాగరాజు తన అనుచరులంటే భయం కలుగుతుందని ఆ తరువాత కోరుట్ల పట్టణంలోని ఏ సెటిల్మెంట్ అయినా తామే చేయవచ్చని అందుకు లక్ష్మీరాజం సరైన వ్యక్తిగా ఎంచుకొని గత నెల 30వ తారీఖు రోజున వంశీ వాళ్ళ ఇంటి మీద దావత్ చేసుకొని ఏ విధంగా చేయాలని పథకం పన్నారు. వారి పథకంలో భాగంగా నరసింహా అనే వ్యక్తి లక్ష్మీరాజం యొక్క కదలికలను గమనిస్తూ నాగరాజుకు చేరవేయవలసినదిగా సరైన సమయము స్థలము చూసి నాగరాజుకు చెప్పినట్లయితే నాగరాజు అతని తమ్ముడు త్రిమూర్తులు లక్ష్మీరాజంని చంపితే అట్టి హత్యను పిల్లి సత్యనారాయణ త్రిమూర్తులు తామే చేసినట్టుగా పోలీసులకు లొంగిపోవాలని అందుకు నాగరాజు వారికీ 1 లక్ష రూపాయలు, కొంత భూమిని ఇచ్చే విధంగా ఒప్పుకున్నాడు. అందుకు సహకరించిన మిగిలిన వారికి కూడా ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయలు సర్దుతానని చెప్పినాడు. అందుకు అందరు కూడా ఒప్పుకున్నారు. తమ పథకంలో భాగంగా తేది: 08-08-2023 రోజు ఉదయం అందాజా 9 గంటలకు శంకర్ హోటల్ కు టీ తాగడానికి వచ్చిన లక్ష్మీరాజం ను గమనించి నరసింహ వాట్సప్ కాల్ ద్వారా నాగరాజుకు తెలియజేయగా నాగరాజు అతని తమ్ముడు త్రిమూర్తి ఒకే బైక్ పై వచ్చి నాగరాజు కత్తితో దాడి చేస్తుండగా అతని తమ్ముడు తనని తీసుకుపోవడానికి మోటార్ సైకిల్ తో రెడీగా ఉన్నాడు. అట్టి సమయంలో విశాల్, పిల్లి సత్యనారాయణ ఒకవైపు ఒక బైకు పైన, వంశీ అతని తమ్ముడు మధుమోహన్ మరో బైక్ పైన, దీపక్ ఏ సిద్ధు, ప్రభాస్ లు మరో బైక్ పై మూడు వైపులా లక్ష్మీరాజం వారి నుండి పారిపోకుండా చూస్తుండగా నాగరాజు లక్ష్మీరాజంపై కత్తితో దాడి చేసినాడు. వెంటనే అక్కడి నుంచి వంశీ వాళ్ళ పొలం దగ్గర 9 మంది కలుసుకొని వారి పథకంలో భాగంగా అక్కడి నుంచి పిల్లి సత్యనారాయణ, త్రిమూర్తులు కలిసి లక్ష్మీరాజం ను చంపినారని పోలీసు వారికి అనుమానం వచ్చే విధంగా ఉండాలని పల్సర్ పై అక్కడ నుంచి పారిపోయినారు. అనంతరం హత్య చేస్తుండగా అక్కడే ఉండి చూసినవారు నాగరాజు ను గుర్తుపట్టారని తెలుసుకొని లక్ష్మీరాజంను చంపడానికి ఉపయోగించిన కత్తులను మరియు హత్య రోజు వారు ఉపయోగించిన మోటార్ సైకిల్లను వంశీ వాళ్ళ పొలం దగ్గర దాచిపెట్టి, మిగిలిన వారు కూడా పోలీస్ వారికి దొరకకుండా దాక్కొని ఈరోజు ఉదయం మరల కోరుట్ల పట్టణం మీదుగా పారిపోతుండగా కోరుట్ల పట్టణ సీఐ ప్రవీణ్ తన సిబ్బందితో నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. మృతుని హత్యపై అతని బంధువులు మరి కొంత మందిపై అనుమానం వ్యక్త పరుస్తున్నారు. అట్టి అనుమానానికి సంబంధించి మరికొంత మందిని విచారించవలసిన అవసరం ఉన్నది. దానితో పాటుగా మరికొంత సాంకేతిక సమాచారం సేకరించవల్సిన అవసరం ఉంది.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజామంటలు)**
ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ముత్తారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు ఈశ్వర్ రెడ్డి కుటుంబాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బిఆర్ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి, రవీందర్ రెడ్డి, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ముత్తారం సర్పంచ్ శాంతి కుమార్, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు లాజరస్, తదితరులున్నారు.

## నేడు రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

**భీమదేవరపల్లి ఆగస్టు 11 (ప్రజామంటలు):**
నేడు రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో నిర్వహించ నున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సామల లింగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం లింగమూర్తి విలేకరులతో మాట్లాడుతూ.... నేడు జరిగే రిటైర్డ్ ఉద్యోగుల సమావేశమునకు రిటైర్డ్ ఉద్యోగులు హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

పెద్దపల్లి: మకిలి దుస్తులను చేతులతో శుభ్రం చేసే రజకులే అంటరానితనానికి అస్పృశ్యతకు నిదర్శనమని, అలాంటి వృత్తిని జీవనోపాదిగా చేసుకుని బతుకుతున్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేయాలని మన రజక సంఘం జాతీయ అధ్యక్షుడు కొల్లూరి మల్లేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ అధ్యక్షతన గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలోని 17రాష్ట్రాల్లో రజకులకు ఎస్సీ రిజర్వేశన్లను అక్కడి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, ఇటీవలే మధ్యప్రదేశ్ లోని బీజేపీ పాలిత ప్రభుత్వం సైతం ఎస్సీలుగా గుర్తిస్తూ జీవో జారీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే, రిజర్వేషన్లపై పార్లమెంట్లో బిల్లు చేయడానికి అవకాశం ఉందని, వెంటనే తెలంగాణా ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం లేఖ రాసినా గానీ, తెలంగాన ప్రభుత్వం స్పందిచకపోవడం భాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# భద్రతా బలగగాల స్థయిర్యం దెబ్బతీయొద్దు!

పుల్వామా ఘటన..సర్జికల్ స్ట్రయిక్స్‌పై రెండేళ్లు దాటినా ఇంకా విమర్శలు చేయడం రాజకీయ నాయకు లకు సరికాదు. ఒకవేళ ఈ ఘటనలతో మోడీ రాజకీయ లబ్ది పొందాలనుకుంటే... అంతక న్నా ఎక్కువగా విపక్ష పార్టీలు లబ్దికోసం యత్నిస్తున్నాయనే చెప్పాలి. ఎందుకుంటే ఈ విషయం చాలా సున్నితమైనది. అది కూడా భద్రతాదళాల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదు. మన సైనికులు ఎందరో వారి జీవితాలను త్యాగంచేసి పోరాడుతున్నారు. ఒకవైపు చైనా మరోవైపు పాక్ కయ్యానికి కాలుదువ్వ తోంది. నిరంతరంగా వీరితో మన దళాలు పోరాడుతున్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పదేపదే దీనిని ప్రస్తావించడం, తాజాగా తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా దీనిని రాజకీయం చేయాలని చూడడం సరికాదు. సర్జికల్ స్ట్రయిక్స్ జరిపాక సైన్యానికి స్వేచ్ఛను ఇచ్చారు. ఆ తరవాతనే సరిహద్దుల్లో ఇప్పుడు బారత్ గట్టిగా పోరాడగలుగుతోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలో మన బలగాలు నిత్యం పోరాడుతున్నాయి. వారి జీవితాలను ఆత్మాహుతి చేస్తున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో భారత్ వ్యతిరేక ప్రకటనలు పాక్ ప్రేరేపిత సంస్థల నుంచే వస్తున్నాయి. ఇకపోతే అధికార విపక్ష పార్టీల మధ్య విమర్శలు ప్రతివిమర్శలు వేడెక్కుతున్నాయి. ఇది పాక్‌కు కలిసివచ్చే అంశంగా చూడాలి. ఇటీవల భారత్ వ్యతిరేకతకు పాల్పడుతున్న అనేక యూట్యూబ్ ఛానళ్లను కూడడా నిషేధించిన విషయం ఇక్కడ గమనించాలి. పుల్వామా ఉగ్రదాడిపై విపక్ష కాంగ్రెస్, అధికార బీజేపీల మధ్య మాటల యుద్ధం మల్లీ మొదలు కావడం అన్నది భారత వ్యతిరేక శక్తులకు ఆజ్యం పోసేదే తప్ప మరోటి కాదు. 947, 1965, 1971 నాటి యుద్ధాల్లో కూడా మన సైనికులు వీరోచితంగా పోరాడి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పిన విషయాన్ని మరువరాదు. వీరజవాన్ల త్యాగాలు వృథాగా పోవని, ఇప్పుడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ మాదిరిగా భద్రతపై రాజీపడ బోమని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. ఓ వైపు భద్రతా బలగాలు, ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని చెబుతూనే హస్తం పార్టీ అడపాదడపా తన అసలు రంగును బయటపెట్టుకుంటున్న తీరు సరికాదు. విమర్శలకు కూడా ఓ హద్దుండాలి. సర్జికల్ స్ట్రయిక్స్ జరిగాయా..జరిగితే రుజువేదని కెసిఆర్ ఇప్పుడు ప్రశ్నించడం కూడా దేశ బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయడం తప్పమరోటికాదు. రాజకీయాలు వేరు..దేశ భద్రత వేరని పాలకులు గగుర్తించాలి. ముంబై దాడులే కావచ్చు...పార్లమెంట్‌పై ఉగ్రదాడి కావచ్చు... పూరి నరమేధం కావచ్చు...తాజాగా పుల్వామా కావచ్చు..ఏ విషయంలోనూ పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేలా భారత్ ఎప్పటికప్పుడు యత్నిస్తూనే ఉంది. మనలో విభేదాలను దీనిని అలుసుగా తీసుకుని పాక్ దూకుడుగా ప్రవర్తిస్తోంది. పుల్వామా ఉగ్రవాద దాడి తరవాత భారత సైన్యం దుందుడుకు, దుస్సాహస చర్యలకు దిగడానికి వెనకాడడం లేదు. సైనిక పరంగా జవాబివ్వాల్సిన చోట ఎక్కడా మన బలగాలు వెనక్కి తగ్గగడం లేదు. భారత సైన్యానికి ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిందేనని సైన్యానికి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఆదేశాలివ్వడం మనం గమనించాలి. పుల్వామా ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్ హస్తం లేదనీ, భారత్‌లోనే ఆ దాడికి కుట్ర పన్ని అమలు చేశారని పాక్ వాదించడం ద్వారా తప్పించుకునే ప్రయత్నాలుచేసింది. అలాగే సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత కూడా ఇలాంటి బుకాయింపులే పాక్ నుంచి వచ్చాయి. కానీ అభినవ్ బింద్రా పట్టుబడ్డ తీరు తరవాతి పరిణామాలు మనకు తెలిసిందే. పుల్వామా ఘటన తరవాత దేశమంతటా అసువులు కోల్పోయిన జవాన్లకు సానుభూతి వెల్లువ మాత్రమే కాదు, కశ్మీర్‌లో ఉగ్రవాదుల పట్ల, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ పట్ల తీవ్ర వ్యతిరేకత కూడా పెల్లుబికింది. ఆక్రమిత కశ్మీర్‌పై భారత సైన్యం దాడి చేస్తుందని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేస్తుందని, మసూద్ అజర్ లాంటి ఉగ్రవాదులను హతమారుస్తుందని రకరకాల అంచనాలు ప్రచారం అయ్యాయి. మోదీ ఈ అవకాశాన్ని వదులుకోరు.. పాక్‌కు ఏదో రీతిలో బుద్ధి చెబుతారని ప్రజలంతా భావించారు. అయితే అంతర్జాతీయంగా ఉన్న ఒత్తిళ్లను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. సీమాంతర ఉగ్రవాదాన్ని అనేక సందర్భాల్లో విమర్శించి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అసమర్థ వ్యాఖ్యలుచేయడం సరికాదు. 2014లో మోదీ అధికారంలోకి రావడానికి పాకిస్థాన్, సీమాంతర ఉగ్రవాదం పై ఆయన చేసిన ప్రకటనలు కూడా ఎంతో కొంత కారణమయ్యాయన్న విషయం కాదనలేము. అయితే నిఘా విభాగాలను మోడీ సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. పుల్వామా, కార్గిల్ రెండూ పాకిస్థాన్ ప్రేరేపిత ఘటనలే అన్నది ముమ్మాటికి నిజం. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నరేంద్రమోదీ కశ్మీర్ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలు అక్కడ ప్రజాస్వామ్య వాతావరణం ఏర్పడేందుకు, మానవీయ విలువలు ఏర్పడేందుకు, కశ్మీరీలను మనలో కలుపుకునేందుకు దోహదం చేసాయి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పెద్ద విజయాన్ని సాధించాం. అక్కడ తన్ని తరిమివేయబడ్డ కాశ్మీర్ పండిట్లకు ఆదరణ దక్కింది. వారిలో ధైర్యం వచ్చింది. ఉగ్రవాద చర్యలను అరికట్టే కార్యక్రమాలు ముమ్మరంఅయ్యాయి. కాశ్మీర్‌లో ప్రస్తుత పరిస్థితులు చూస్తూంటే దీర్ఘకాలం హింసాయుత ఘర్షణలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటిని తట్టుకుని ముందుకు సాగాలి. అలాగే అక్కడ ప్రజలను గత పాలకులుఏ పరోక్షంగా ప్రేపిస్తున్నారు. చాలామందదికి పాక్‌తో సంబంధాలు ఇప్పటికీ ఉన్నాయి. వీటిని కాదనలేం. ఈ క్రమంలో దేశభద్రతా చర్యల విషయంలో మనమంతా సంయమనంతో విమర్శలు చేయాలి. మన ప్రకటనలు పాక్‌కు,చైనాకు ఉప్పందించేలా ఉండరాదు.

# రష్యా ఉక్రెయిన్ ఉద్రిక్తతల ప్రభావం మనపై ఎంత?

న్యూఢిల్లీ: ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందని అంటారు. రష్యా ఉక్రెయిన్ ఉద్రిక్తతల ప్రభావం మనపైన అలాగే పడుతుందన్న ఆందోళనలున్నాయి. ప్రపంచమే కుగ్రామంగా మారిన ఈ డిజిటల్ యుగంలో ఎక్కడ చీమ చిటుక్కుమన్నా అన్ని దేశాలకూ కష్టనష్టాలు తప్పవు. ఉక్రెయిన్‌లో ఉన్న భారతీయ విద్యార్థుల భద్రత పాటు రాబోయే రోజుల్లో సహజవాయువు దగ్గర్నుంచి గోధుమల వరకు అన్ని రకాల ధరలు పెరిగిపోయి సామాన్యుడి నడ్డి విరుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్‌లో దాదాపుగా 20 వేల మంది భారతీయులు ఉన్నారు. ఎల్కతుర్తి ఆగస్ట్ 11 (ప్రజామంటలు) ఎల్కతుర్తి మండలంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో జగత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి చాలుతో సత్కరించి నా ఎల్కతుర్తి మండల సర్పంచులు ఇందులో ముఖ్య అతిథులుగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, కొమ్మిడి నిరంజన్ రెడ్డి, సురేష్ రెడ్డి, రజిత దేవేందర్ రావు, సాంబమూర్తి, రమాప్రసాద్, అనిత రాజు, మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపినారు. వీరిలో ఎక్కువగా మెడికల్ విద్యార్థులే. ఫార్మా, ఐటీ రంగ నిపుణులూ ఉన్నారు. ఇప్పుడు వారి భద్రతపై ఆందోళన నెలకొంది. వారిని వెనక్కి తీసుకురావడానికి భారత్ ప్రత్యేకంగా విమానాలు నడుపుతోంది. రష్యాపై ఆయుధాల కోసం మనం ఎక్కువగా ఆధారపడి ఉన్నాం. ఎస్?400 క్షిపణి వ్యవస్థ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాం. అమెరికా రష్యాపై ఆంక్షల నేపథ్యంలో ఈ ఒప్పందం రద్దు కోసం అగ్రరాజ్యం నుంచి మనపై కూడా ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఉద్రిక్తతల్లో చైనా పాత్ర కూడా మనపై ప్రభావాన్ని చూపిస్తోంది. 2020 జూన్‌లో గల్వాన్ ఘర్షణల తర్వాత చైనాతో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. డ్రాగన్ దేశంతో రష్యాకి మంచి స్నేహబంధం ఉండడంతో పాటు అక్కడ ప్రభుత్వంలో పరపతి కూడా ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వానికి పుతిన్ ప్రభుత్వంపై గట్టి విమర్శలు చేయలేక, ఉక్రెయిన్‌కి మద్దతునిచ్చే పరిస్థితి లేక ఎటూ మొగ్గు చూపించకుండా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. 2014 నుంచి చమురు ధరలు కనీవినీ రీతిలో పెరిగిపోతున్నాయి. ముడి చమురు బారెల్ ధర 100 డాలర్లకి సమీపంలో ఉంది. యూరప్ దేశాలకు రష్యా నుంచే చమురు సరఫరా జరుగుతుంది. రష్యాపై ప్రపంచ దేశాల ఆంక్షలతో బారెల్ ధర 150 డాలర్లకు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా భారత్‌లో పెట్రోల్ ధరలు లీటర్‌కి రూ. 7?8 రూపాయలు పెరిగే అవకాశం ఉంది. భారత్‌కి అవసరమైన చమురులో 85శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. దీంతో చమురు దిగుమతుల వ్యయం తడిసిమోపెడు అవుతుంది. కరోనా సంక్షోభం ఆహార ధాన్యాల ఎగుమతి దిగుమతులపై తీవ్రంగానే ప్రభావం చూపిస్తోంది. గోధుమల ఎగుమతిలో రష్యా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంటే, ఉక్రెయిన్ నాలుగో స్థానంలో ఉంది. ఈ రెండు సమరానికి సై అనడంతో వాటి ధరలు కూడా ఆకాశా న్నంటే అవకాశాలున్నాయి. బీరు తయారీకి వాడే బార్లీ గింజలు అధికంగా ఉక్రెయిన్‌లో పండుతాయి. కరోనా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుం టున్న బీరు కంపెనీలకూ ధరాభారం తప్పదు. వంట నూనె ధరలు కూడా మరింతగా పెరిగే చాన్స్ ఉంది. ప్రపంచ దేశాల్లో సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉత్పత్తిలో ఉక్రెయిన్ మొదటి స్థానంలో ఉన్నందున వాటి ధరలకి రెక్కలు రావచ్చు. రష్యాపై ఆంక్షల కారణంగా పలాడియమ్ లోహం ఎగుమతులు నిలిచిపోతాయి.

# చిత్తవుతున్న పత్తిరైతులు

## తేమ పేరుతో అధికారుల తిరస్కరణ దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న



ఆదిలాబాద్, : ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా పత్తి రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. సీసీఐ కొనుగోలు కేంద్రం అధికారులు నిబంధనల పేరిట ఇబ్బందులు పెడుతుండటంతో గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. పత్తి బాగాపండించే ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం లాంటి జిల్లాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. సిసిఐ నిబంధలను పత్తి రైతులను పంట అమ్ముకునేలా చేస్తోంది. దీంతో పత్తి రైతు దిగులు చెందుతున్నాడు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. ప్రధానంగా కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో పత్తిని ఎక్కువగా పండిస్తారు. ఈ ఏడాది జిల్లాల్లో వేల హెక్టార్లలో రైతులు పత్తి పంట సాగు చేశారు. వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని భావించారు. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. ఎడతెరపి లేకుండా 15 రోజుల పాటు వర్షం కురియడంతో పంట చేలల్లోనే నీరు నిలువగా, కొన్ని చోట్ల పత్తి నల్లబారింది. దీంతో లక్ష క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయాధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. పత్తి కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో పత్తి సాగు చేసిన రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి సీసీఐలో ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రం వద్ద సీసీ కెమెరాలు అమర్చడంతో పాటు అమ్మకానికి వచ్చిన రైతు ఆధార్ కార్డును సరిచూసి, ఐరిష్ కెమెరా ద్వారా వివరాలు సరిచూసి, వేలి ముద్ర తీసుకుని కొనుగోలు చేయాలని ఆదేశాలు వచ్చాయి. తక్‌పట్టీపై కూడా రైతు ఫొటో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అయినా తేమశాతం పేరుతో తిప్పిపంపడంతో రైతులు పత్తి అమ్మకాలు జరుగక ఇబ్బందులు పడుతున్నారు. అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇలా ఏ గ్రామానికి వెళ్లినా మధ్య దళారులు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగా పత్తి పంట కొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికారులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# లాభాలనిచ్చే.. శనగ సాగు..



గాంధారి,: యాసంగి ఆరుతడి పంటల్లో ప్రధానమైన శనగను కామారె డ్డి జిల్లాలోని పలు మండలాల్లో అధికంగా సాగుచేస్తున్నారు. మార్కెట్ లో శనగ ఉత్పత్తులకు డిమాండ్ ఉండడంతోపాటు, తక్కువ పెట్టుబడి, నీటి వనరులు లేకున్నా పండుతుండడంతో చాలా మంది రైతులు శనగ వైపు దృష్టి సారించారు. వానకాలంలో సాగు చేసిన సోయా, మక్కజొన్న, మినుము, పెసర వంటి పంటలు కోసిన వెంటనే, తడిగా ఉన్న వ్యవసాయ భూముల్లో రైతులు శనగ విత్తనాలను వేశారు. ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాలో దాదాపు 45వేల ఎకరాల్లో శనగ పంటను సాగుచేస్తున్నారు. శనగ వేసిన తర్వాత భూమిలో తడి ఉంటే చాలు విత్తనం మొలకెత్తుతుంది. అనంతరం వాతావరణంలో ఉండే మంచు, నీటి బిందువులను గ్రహించి పంట ఏపుగా పెరుగు తుంది. యాసంగిలో సాగు చేయడం సులువుగా ఉండడంతోపాటు ఈ ఏడాది అనుకున్న విధంగా వర్షాలు కురవడంతో చాలా మంది రైతులు శనగ పండించారు. జిల్లాలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడంతో యాసంగిలో శనగ పంట సాగువిస్తీర్ణం పెరిగింది.

45వేల ఎకరాల్లో శనగ సాగు..: కామారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం దాదాపు 45వేల ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం యాసంగిలో ఆరుతడి పంటలను వేసుకోవాలని తెలుపడానికి ముందుగానే జిల్లాలో చాలా మంది శనగ పంటను సాగు చేశారు. విత్తనాలు విత్తుకునే సమయంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో శనగ పంట సాగుకు భూములు అనుకూలంగా మారాయి. దీంతో నల్లరేగడి భూములు అధికంగా ఉన్న గాంధారి, సదాశివ నగర్, జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, తాడ్వాయి, పిట్లం, భిక్కనూరు, దోమకొండ, పెద్దకొడప్‌గల్, ఎల్లారెడ్డి, లింగంపేట్, రాజంపేట్ తదితర మండలాల్లో రైతులు శనగ పంటను సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో భలే డిమాండ్..: శనగ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నది. శనగలతోపాటు, మార్కెట్‌లో శనగ పప్పు, శనగ పిండి, పుట్నాలకు గిరాకీ బాగున్నది.

దీంతో రైతులు పండించిన శనగ మంచి ధర పలుకుతున్నది. శనగ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉండడంతో చాలా మంది రైతులు యాసంగిలో సాగు చేసేందుకు ఆసక్తి చూపారు.

అన్నదాత హర్షం..: రైతులు సాగుచేస్తున్న శనగ పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి రిబ్బలు కట్టి, పూత, కాత దశలో ఉన్నది. శనగ పంటకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో రైతులు సంతోషపడుతున్నారు. ప్రస్తుతం సాగుభూముల్లో సరైన తేమ ఉండడంతో శనగ పంట ఏపుగా పెరుగుతుందని, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అధిక దిగుబడులు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ టీడీపీ వైపు చూపు..



అనంతపురం, : ఎన్నికలు దగ్గర పడే కొద్దీ తమ రాజకీయ భవిష్యత్ కోసం నేతలు చివరి నిమిషం వరకూ ప్రయత్నిస్తూనే ఉంటారు. తాము ఉన్న పార్టీలో తమకు గౌరవం, టిక్కెట్ వస్తుందన్న నమ్మకం లేకపోతే ఇక పార్టీని వీడటం ఖాయం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా అదే జరుగుతుంది. వైసీపీలో ఉన్న అసంతృప్తి నేతలు టీడీపీ వైపు చూస్తున్నారు. మరో వైపు చంద్రబాబు చివరి నిమిషంలో వస్తే కుదరదని చెప్పడంతో టీడీపీ వైపు దూకేందుకు కొందరు నేతలు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. వైసీపీలో ప్రాధాన్యత లేక... అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో మాజీ మంత్రి శమంతకమణి, ఆమె కూతురు మాజీ ఎమ్మెల్యే యామిని బాలలు టీడీపీ వైపునకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. వారికి వైసీపీలో తగిన పదవులు లభించక పోవడం, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పట్టించుకోక పోవడంతో మనస్తాపంతో ఉన్నారు.

వైసీపీలో తాము కొనసాగితే రాజకీయంగా భవిషయత్ ఉండదని వారు భావిస్తున్నారు. శమంతకమణి కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వచ్చారు. టీడీపీలో చంద్రబాబు సముచిత గౌరవాన్ని ఇచ్చారు. శమంతకమణికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు.ఆమె కూతురుయామినీ బాలకు 2014లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంతో ఆమె గెలిచారు. కానీ 2019 ఎన్నికల్లో వీరికి టిక్కెట్ ఇవ్వకుండా జేసీ అనుచరులైన బండారు శ్రావణికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. దీంతో వీరు వైసీపీలోకి జంప్ చేశారు. వైసీపీలో చేరిన తర్వాత అనేక పదవుల కోసం ఎదురు చూశారు.. కానీ ఎమ్మెల్సీ పదవిని ఆశించిన శమంతకమణికి నిరాశ ఎదురయింది. భవిష్యత్ లో కూడా వస్తుందన్న ఆశలేదు. ఇక వచ్చే ఎన్నికల్లోనూ తమ కుటుంబానికి టిక్కెట్ లభిస్తుందన్న గ్యారంటీ లేదు. ఎందుకంటే ఇక్కడ జొన్నలగడ్డ పద్మావతి, ఆమె భర్త సాంబశివారెడ్డి స్ట్రాంగ్ అయ్యారు. టీడీపీ పరిస్థి?తి టీడీపీ నుంచి హామీ లభిస్తే దూకేందుకు సిద్దంగా ఈ తల్లీ కూతుళ్లున్నారు. మరి చంద్రబాబు వీరి రాకకు ఓకే చెబుతారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# ఖాళీ అవుతున్న గ్రామాలు..

ఖాట్మాండు, : భారత సరిహద్దుల్లో చైనా కొత్తగా గ్రామాలను నిర్మిస్తోందని, ప్రజలను తరలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ వైపు చైనా-నేపాల్ సరిహద్దుల్లోని గ్రామాలు ఖాళీ అవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సరిహద్దులను విడిచి వలస వెళుతున్నారు ప్రజలు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని పిథోరాగఢ్ జిల్లాలో చైనా- నేపాల్ సరిహద్దుల్లో ఉన్న 59 గ్రామాలు ఇప్పటికే ఖాళీ అయ్యాయి. ఏ గ్రామంచూసినా మనిషి జాడ కనిపిండం లేదు. పిథోరాగఢ్ జిల్లాలో ప్రస్తుతం 1542 గ్రామాల్లోనే ప్రజలు ఉన్నారు. మూడేళ్ల క్రితం ఆ సంఖ్య 1601గా ఉండేది. 59 గ్రామాలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. ఇందులో పిథోరాగఢ్ ఏరియాలో 13, గంగోలీహాట్, డీడీహాట్, బెరీనాగ్ తాలుకాల్లో ఒక్కోదాంట్లో ఆరు, ధారచూలాలో 3, గణాఈ- గంగోలీ, ఫాంఖూ, థాల్‌లో 3 చొప్పున గ్రామాలు ఖాళీ అయ్యాయి. మూడేళ్ల క్రితం గ్రామాల్లో 16వేల మంది జనాభా ఉండేదని వివరిం చారు జల్ నిగమ్ అధికారి రంజీత్ ధర్మసత్తూ. 2019, 2020, 2021లో ఇంటింటి సర్వే చేపట్టామని, బ్రాహ్మణ క్షేత్రంలోని 1601 గ్రామాల్లో సుమారు 40 నుంచి 50 గ్రామాలు గడిచిన మూడేళ్లలో దాదాపుగా ఖాళీ అయ్యాయి అని తెలిపారు, జల్ నిగమ్ అధికారి రంజీత్ ధర్మసత్తూ.ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడి 21 ఏళ్లు గడుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి కోసం రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించాయి. కానీ, ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కనీస వసతులు లేవు. చాలా గ్రామాలకు సరైన రోడ్లు లేవు. విద్యుత్తు, నీరు, సమాచారం, ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి సౌకర్యాలు లేకపోవ డం వల్ల వలసలు పెరుగుతున్నాయి. సరైన వైద్య సౌకర్యం లేకపోవడ మే వలసలకు ప్రధాన కారణం అనే వాదనలు వినిపిస్తున్నాయి.ఇదే అంశానికి సంబంధించి పిథోరఘర్ జిల్లా అభివృద్ధి అధికారి గోపాల్ గిరి గోస్వామి మాట్లాడుతూ, "రోడ్డు కనెక్టివిటీ లేకపోవడంతో, ఉపాధి అవకాశాలు తగ్గుతుండటంతో ఈ గ్రామాల నుండి ప్రజలు వలస వెళ్లడానికిప్రధాన కారణాలు." అని అన్నారు. జిల్లాలోని భటాడ్ గ్రామానికి చెందిన ప్రకేష్ పాండే మాట్లాడుతూ, "మెరుగైన మౌలిక సదుపాయాలు, ఉద్యోగ అవకాశాల కోసం ప్రజలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వలస వెళు తున్నారు. అంతేకాకుండా, ఆరోగ్య మరియు విద్య సౌకర్యాల కొరత స్థానికులను పట్టణ కేంద్రాలకు తరలించడానికి ప్రేరేపిస్తుంది. ఈ గ్రామాల్లోవ్యవసాయ భూములుబీడుగా మారాయని, చిరుతపులి వంటి వన్యప్రాణులు తరచూ సంచరిస్తున్నాయని తెలిపారు.


# చిన్నారులపై ఒమిక్రాన్ పడగ..! ముప్పు తప్పదా..?




కరోనా మహమ్మారి కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ఇప్పుడు అందరినీ టెన్షన్ పెడుతోంది.. ఫస్ట్ వేవ్, సెకండ్ వేవ్.. ఇప్పుడు ఒమిక్రాన్ కొత్త వేరియంట్ థర్డ్ వేవ్‌కు కూడా దారితీసే ప్రమాదం ఉందనే హెచ్చరికలు ఉన్నాయి.. అయితే, ఫస్ట్‌వేవ్, సెకండ్ వేవ్ సమయంలోనూ చిన్నారులు కరోనా బారినపడ్డా.. ఇప్పుడు ఒమిక్రాన్ చిన్నారులపై పడగ విప్పుతుందా? అనే టెన్షన్ మొదలైంది.. దానికి కారణం లేకపోలేదు.. ఎందుకంటే.. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో మొదటి ఒమిక్రాన్ పాజిటివ్ కేసు నమోదైంది. ముర్షిదాబాద్ జిల్లాకు చెందిన ఏడేళ్ల బాలుడికి ఒమిక్రాన్ పాజిటివ్‌గా తేలింది.. ఈ చిన్నారి తల్లిదండ్రులతో కలిసి అబుదాబి నుంచి డిసెంబర్ 10న హైదరాబాద్ మీదుగా పశ్చిమ బెంగాల్‌కు చేరుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. అబుదాబి నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోగానే ఆర్టీ- పీసీఆర్ టెస్ట్ కోసం నమూనాలు సేకరించారు. బాలుడి నుంచి సేకరించిన నమూనాలో జీనోమ్ సీక్వెన్సింగ్ ఒమిక్రాన్ వేరియంట్ పాజిటివ్‌గా తేలింది.. కానీ, బాలుడి తల్లిదండ్రులకు ఒమిక్రాన్ నెగిటివ్‌గా వచ్చింది? దీంతో.. ముర్షిదాబాద్ జిల్లాలో స్థానిక ఆసుపత్రిలో బాలుడికి చికిత్స అందిస్తున్నారు.. భారత్‌లో ఇప్పటి వరకు 40కి పైగా ఒమిక్రాన్ పాజిటివ్ కేసులు వెలుగు చూడగా.. అందులో ఓ చిన్నారి కూడా ఉండడం ఇప్పుడు కలవరానికి గురిచేస్తోంది.. ఒమిక్రాన్ నుంచి ప్రాణాపాయం పెద్దగా లేదని చెబుతున్నా.. జెట్ స్పీడ్‌తో వ్యాపిస్తోంది.. మరి.. చిన్నారులపై దీని ప్రభావం ఏస్థాయిలో ఉంటుంది అనేది మాత్రం తేలాల్సిఉంది.

## పెరిగిపోతున్న భూ సమస్యలు...

# కనిపించని ల్యాండ్ సర్వేయర్లు



హైదరాబాద్, : ఇద్దరు వ్యక్తులు గానీ, ఒకే సర్వే నెంబర్‌లో భూమిని సాగుచేస్తున్న రైతులకు గానీ భూ సమస్య వచ్చినప్పుడు పరిష్కరించే నాథుడే కరువైయ్యారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం భూ పంచాయితీలు కోకొల్లాలుగా వస్తున్నాయి. పొలం గట్ల మధ్య పంచాయితీతో భూమిని సాగు చేయకుండా వదిలివేయడం జరుగుతుంది. దీంతో సమస్య మరింత జఠిలమై భూ వివాదాలకు కారణమవుతున్నాయి. ఈ సమస్యలను సకాలంలో పరిష్కారించాలని బాధితులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు. అందుకు అనుగుణంగా భూ సర్వేయర్లు అందుబాటులో ఉండాలి. వీళ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రతి రోజు పంచాయితీలకు గ్రామలు అడ్డాగా మారిపోయాయి.అత్యవసర పరిస్థితిలో భూములను సర్వే చేయాల్సి ఉన్నప్పుడు కూడా రోజుల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపురించింది. నిన్న మొన్నటి వరకు రైతులు.. హెచ్చుతగ్గులుగా భూమి ఉన్నప్పటికీ సాగు చేయడం నిలిపివేసే వాళ్లు కాదు. నేడు భూములకు ధరలు పెరిగిపోవడంతో ప్రతి ఒక్కరూ భూములను సర్వే చేసిన తర్వాతనే సాగుకు మొగ్గుచూపుతున్నారు. ఇలాంటి కష్టకాలంలో జిల్లాలకు సరియైన సర్వేయర్లు లేకపోవడంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాలో కలిపి మొత్తం 52 మంది సర్వేయర్లుండాలి. కానీ, అందులో సగం మంది లేకపోవడం గమనార్హం. రంగారెడ్డి జిల్లాలో 5 డివిజన్లు, 27 మండలాలుండగా కేవలం 14 మంది మాత్రమే సర్వేయర్లున్నారు. అదే వికారాబాద్?జిల్లాలో రెండు డివిజన్లు, 18 మండలాలకు ఏడుగురు పనిచేస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. మిగిలిన పోస్టులన్నీ ఖాళీలుగానే మిగిలిపోయాయి. గత ఐదేండ్లకు పైగా ఒక సర్వేయర్?రెండు, మూడు మండలాలకు ఇన్‌చార్జీలుగా పనిచేస్తున్నారు. దీంతో సర్వేయర్లకు డిమాండ్ పెరిగిపోయింది.జిల్లాలో మంజూరు పోస్టుల్లో సగం మంది సర్వేయర్లు ఉన్నారు. ఇందులో కొంత మంది సర్వేయర్లు వివిధ భూసేకరణ విభాగంలో పనిచేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని 14 మందిలో మండలాల్లో 10 మంది పనిచేస్తున్నారు. వికారాబాద్? జిల్లాలో 10 మందిలో 8 మంది సర్వేయర్లే మండలాల్లో పనిచేస్తున్నారు. మిగిలిన సర్వే డిప్యూటేషన్ పద్ధతిలో జిల్లాలోని భూ సేకరణ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు.అవసరాలను అనుగుణంగా సర్వేయర్లు పనిచేయడం షురూ చేస్తున్నారు. రంగారెడ్డి, వికారాబాద్?జిల్లాలో వేల సంఖ్యల్లో దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకపోతున్నాయి.

## మంగళగిరి దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

గుంటూరు : పటమట లంక పంట కాలువ రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌లో చోరీని పోలీసులు చేధించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.9.72 లక్షల నగదు, 6.7 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ వీ హర్షవర్ధన్ రాజు కేసు వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా మంగళగిరి మార్కండేయ కాలనీకి చెందిన వేముల శ్రీను శ్రీలక్ష్మి అపార్ట్‌మెంట్‌లో గత కొన్నేండ్లుగా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అతడి భార్య లక్ష్మి పనిమనిషిగా పనిచేస్తున్నది. అపార్ట్‌మెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో నివసించే ఓ కుటుంబం ఈ నెల 10న హైదరాబాద్ వెళ్తున్నారని తెలుసుకున్న నిందితులు.. భార్యను పుట్టింటికి పంపించి, అదే రోజు రాత్రి ఇనుప రాడ్‌తో ఫ్లాట్ తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. చోరీ సొత్తులో రూ.4.72 లక్షలు, కొంత బంగారు ఆభరణాలు తన వద్దే ఉంచుకున్నాడు. మిగిలిన సొత్తును గుంటూరు జిల్లా పెదకాకానిలో నివాసముంటున్న అన్నయ్య వేముల మహేష్ వద్ద దాచిపెట్టాడు.

# పెరిగిపోతున్న ఆదాయ అసమానతలు

దేశంలో రోజురోజుకీ ఆదాయ అసమానతలు భారీగా పెరిగిపోతున్నాయి. ధనిక ప్రజలు మరింత ధనవంతులు అవుతుంటే.. పేద ప్రజలు ఇంకా పేదరికంలో జారుకుంటున్నారు. 2021 జాతీయ ఆదాయంలో ఐదో వంతు కేవలం ఒక శాతం మంది దగ్గరే ఉన్నట్లు ప్రపంచఅసమానత నివేదిక తెలిపింది.భారత్‌లో ఆదాయపరమైన అసమానతలు భారీగా పెరిగిపోతున్నట్లు వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ నివేదిక వెల్లడించింది. 2021లో మొత్తం జాతీయ ఆదాయంలో ఒక శాతం ధనవంతులైన భారతీయుల వద్ద 22 శాతం సంపద కలిగి ఉన్నారని ఈ నివేదిక తెలిపింది. ఇక ధనవంతుల జాబితాలో ఉన్న తొలి10 శాతం మంది చేతిలో 57శాతం ఆదాయం ఉన్నట్లు పేర్కొందిఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్న దేశాల్లో ఇండియా కూడా ఉందని వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ 2022 వెల్లడించింది. దేశంలో పేదరికం పెరిగిపోతోందని తెలిపింది. ఆదాయంలో ఉన్నత వర్గాల వాటా ఏటేటా పెరిగిపోతుంటే, కిందిస్థాయిలో ఉన్నోళ్ల వాటా ఇంకా తగ్గుతోందని పేర్కొంది. దేశ ఆదాయంలో 65 శాతం కేవలం 10 శాతం మంది దగ్గర, అందులోనూ 22 శాతం ఆదాయం కేవలం ఒక్క శాతం జనాభా దగ్గరే ఉందని తెలిపింది. అట్టడుగు వర్గాలకు చెందిన 50 శాతం జనం సంపాదించే మొత్తం కేవలం 13 శాతమేనని వివరించింది.దేశంలో సగటున ఒక్కో వ్యక్తి ఆదాయం రూ.2,04,200 ఉండగా.. 50 శాతం జనాభా సంపాదించేది కేవలం రూ.53,610 మాత్రమేనట. వీరికి 20 రెట్లు ఎక్కువగా.. 10 శాతం జనాభా ఆదాయం రూ.11,66,520 ఉందన్నారు. మధ్య తరగతి వారి వద్ద 29.5 శాతం సంపద ఉందని వెల్లడించింది. అదే పైన ఉన్న 10 శాతం మంది వద్ద 65 శాతం, 1 శాతం మంది దగ్గర 33 శాతం సంపద ఉన్నట్లు తెలిపింది. మధ్యతరగతి వారి వద్ద సగటున రూ.7,23,930ల సంపద ఉన్నట్లు నివేదించింది. అదే పైన ఉన్న 10 శాతం మంది దగ్గర సగటున రూ.63,54,070, ఒక శాతం మంది వద్ద రూ.3,24,49,360 సంపద ఉన్నట్లు తెలిపింది. జెండర్ విషయంలో..ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణల వల్ల ఉన్నత వర్గాలకు చెందిన ఒక్క శాతం మంది భారీగా లాభపడ్డారని ఈ రిపోర్టు తెలిపింది. జెండర్ విషయంలోనూ దేశంలో ఇనీక్వాలిటీ ఎక్కువే ఉందని చెప్పింది. ఆసియాలో ఒక్క చైనా తప్ప మిగతా దేశాల్లో మహిళా కార్మిక ఆదాయ వాటా 21 శాతం ఉండగా.. ఇండియాలో ఇది కేవలం 18 శాతం మాత్రమేనని వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్టు వెల్లడించింది.1985 తర్వాత ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల వల్ల ఆదాయ, సంపద విషయంలో అసమానతల్ని పెంచాయని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పైన ఉన్న ఒక శాతం మంది ఆర్థిక సంస్కరణల వల్ల భారీ లబ్ధి పొందారని తెలిపింది. తక్కువ, మధ్య ఆదాయ సమూహాల మధ్య వృద్ధి సాపేక్షంగా ఉన్నట్లు పేర్కొంది. 1985 తర్వాత నుంచి నేటికి పేదరికం పెరుగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. అలాగే, దేశంలో లింగ అసమానతలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. మహిళా కార్మిక ఆదాయ వాటా కేవలం 18 శాతం అని తెలిపింది. ఆసియాలో చైనా మినహా మహిళా కార్మిక ఆదాయ వాటా 21 శాతం కంటే తక్కువ ఉన్నట్లు తెలిపింది. సంపదలో కింద ఉన్నవారి సగటు ఏడాది సంపద రూ.53,610 అయితే, టాప్ 10 సంపన్నుల ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. భారత్‌లోని కుటుంబాల సగటు రూ.9,83,010గా ఉంది.

# కొత్త యాప్.. హాజరు గల్లంతు

## వేతనాలు కోల్పోతున్న ఉపాధి కూలీలు

గోదావరిఖని:హాజరుతో పాటు పనుల్లో అక్రమాలు వెలుగు చూసిన క్రమంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన యాప్ కూలీల వేతనాలపై ప్రభావం చూపుతోంది. యాప్ద్వారా కూలీల హాజరు గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాలో కొత్తగా అమలులోకి వచ్చిన ఈ విధానంతో తాము నష్టపోతున్నామని ఉపాధి కూలీలు వాపోతున్నారు. సర్వరు సక్రమంగా రాకపోగా సమయానికి కొన్ని నిమిషాలు ఆలస్యమైనా అందులో నమోదు కావడం లేదు. ఇది వరకు రాతపూర్వకంగా వేసే హాజరు స్థానంలో ఎన్ఎంఎంఎస్(నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) విధానాన్ని తీసుకువచ్చారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి అమలులోకి తీసుకువచ్చిన యాప్తో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సైతం వారికి హాజరు వేయలేకపోతున్నారు. పాత విధానంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డారు. కూలీలు రాకున్నా వచ్చినట్లు.. పనులు చేయకున్నా చేసినట్లు నమోదు చేసుకునే అవకాశం ఉండేది. తాజాగా వచ్చిన ఎన్ఎంఎంఎస్ విధానం ద్వారా వాటికి అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. పాత విధానంలో హాజరు, చేసిన పనుల వివరాలు సామాజిక తనిఖీల్లో అనేక సార్లు తప్పుగా వెలుగు చూశాయి. కొత్త యాప్ ద్వారా కూలీల చిత్రాలను పని స్థలంలోనే తీసి అంతర్జాలంలో నమోదు చేయాలి. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే యాప్ అందుబాటులో ఉంటుంది. ఈ సమయాల్లోనే కూలీల చిత్రాలు అప్లోడ్ చేయాలి. ఈ సమయాల్లో కూలీలు అందుబాటులో లేకపోయినా.. సర్వర్



మొరాయించినా కూలీల హాజరు నమోదు కాదు. దీంతో వారికి ఆరోజు వేతనాలు జమకావు. కొత్త విధానం ద్వారా చాలాసార్లు హాజరు పడటం లేదు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నాం. హాజరు నమోదు చేసుకునే సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా తీసుకోవడం లేదు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ప్రత్యేక సమయంలోనే నమోదు చేసుకోవాలి. అప్పుడే ఆ రోజు చేసిన పని లెక్కలోకి వస్తుంది. ఉదయం నమోదై సాయంత్రం హాజరు పడకపోయినా రోజంతా పనిచేయనట్లే వస్తోంది. కొన్ని సాంకేతిక సమస్యలున్నాయి. కొత్త యాప్ వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వేసవి కాలం నాటికి పూర్తిస్థాయిలో సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటాం. సర్వర్ సమస్యతో పాటు పని స్థలంలో అంతర్జాలం అందుబాటులో లేకపోయినా ఇబ్బంది వస్తుంది. కింది స్థాయి సిబ్బంది నుంచి సమస్యకు సంబంధించిన పూర్తి సమాచారం తెప్పించుకుంటున్నాం. వాటిని అధిగమించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం.

# ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్పై అసమ్మతి గళం..

కొత్తగూడెం : ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై పలువురు కౌన్సిలర్లు అసమ్మతి గళం విప్పారు. ఛైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తమను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బినామీ పేర్లతో కాంట్రాక్టులు చేస్తున్నారని విమర్శించారు. ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అనుమతివ్వాలని 15 మంది కౌన్సిలర్ల సంతకాల తో పదకొండు మంది కౌన్సిలర్లు కలెక్టరేట్కు వచ్చారు. కలెక్టర్ను కలిసేందుకు అధికారులు ఐదుగురిని మాత్రమే అనుమతిం చారు. కౌన్సిలర్లు ఇచ్చిన ఫిర్యాదు చెల్లదని, అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాటు చేయడం సాధ్యపడదని కలెక్టర్ బదులిచ్చినట్లు సమాచారం. తమ సమస్య ఏంటో కలెక్టర్ తెలుసుకునే ప్రయత్నం చేయలేదని, కనీసం దరఖాస్తు తీసుకోకుండా అగౌరపరిచారంటూ మహిళా కౌన్సిలర్లు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకుని అక్కడి నుంచి పంపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు చీమల సుజాత, పత్తి స్వప్న, కొండపల్లి సరిత, గిన్నా రపు రజిత, తోట లలిత శారద, కడగంచి పద్మ, సంద బింధు, సిలివేరు అనిత, పాబోలు స్వాతి, తార, కొక్కు నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇల్లెందు పురపాలికలో 24 వార్డులుండగా 16 మంది కౌన్సిలర్లు కలెక్టరేట్కు వచ్చామన్నారు. ఛైర్మన్పై ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పాలకవర్గం ఏర్పడి



మూడేళ్లు పూర్తయిన క్రమంలో ఛైర్మన్పై అసమ్మతి కౌన్సిలర్లు అవిశ్వాసానికి పూనుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఇతర కౌన్సిలర్ల మధ్య ఏడాది నుంచి జరుగుతున్న రగడ తెలిసిందే. ఛైర్మన్పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గతంలోనే కొంత మంది కౌన్సిలర్లు రహస్యంగా సంతకాలు సేకరించారు. రాష్ట్ర స్థాయి నాయకుల జోక్యంతో వెనక్కి తగ్గారు. భారాసలో ఉంటూనే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ హరిసింగ్నాయ క్కు ప్రీతిపాత్రులుగా ఉన్న కౌన్సిలర్లు అధికార పార్టీ ఛైర్మన్పై అవిశ్వాస తీర్మానానికి ఆమోదం తెలిపాలంటూ కలెక్టర్ను ఆశ్రయించటం గమనార్హం. అసమ్మతి కౌన్సిలర్లకు అధికార పార్టీలోని పెద్దల అండదండలున్నాయనే ప్రచారం జరుగుతోంది. అసమ్మతి వర్గానికి వైస్ ఛైర్మన్ జానీపాషా, కౌన్సిలర్ మడత రమ మద్దతు తెలపుతున్నట్లు సమాచారం. అసమ్మతి కౌన్సిలర్లు కలెక్టరేట్ నుంచి రహస్య క్యాంపునకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# నిండా నీరు.. ముందుకు కదలని తీరు

## మరమ్మతులకు నోచుకోని ఎగువ మానేరు కాల్వలు, తూంలు



ముస్తాబాద్:ఏళ్ల తరబడి ఎగువ మానేరు జలాశయం కాల్వలో పేరుకుపోయిన తుంగ, పిచ్చి మొక్కలు తొలగించడం లేదు. అక్కడక్కడ ఉపాధి కూలీల ద్వారా పూడిక తొలగిస్తూ నామ మాత్రపు చర్యలు చేపడుతున్నారే తప్పా పూర్తిస్థాయిలో పనులు చేపట్టిన దాఖలాలు లేవు. నిధుల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా వాటికి మోక్షం కలగడం లేదు. ఎగువ మానేరులో జలకళ సంతరించుకొన్నప్పటికీ చివరి ఆయకట్టు వరకు నీరందని పరిస్థితి ఉంది. కాల్వలు, తూంల మరమ్మతులు చేపట్టాలని వేడుకొంటున్నా ఫలితం ఉండటం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంభీరావుపేట మండలం నర్మాలలో ఎగువ మానేరు జలాశయం ఉంది. దీని సామర్థ్యం 31 అడుగులు కాగా, ప్రస్తుతం 26 అడుగుల వరకు నీరు ఉంది. యాసంగి సాగు కోసం మూడు మండలాల్లోని ఆయకట్టుకు డిసెంబరు 16న ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి నీటిని విడుదల చేశారు. కుడి కాల్వ ద్వారా గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మూడు మండలాల్లోని నర్మాల, కోళ్లమద్ది, కొత్తపల్లి, లింగన్నపేట, మల్లారెడ్డిపేట, బండలింగంపల్లి, గోపాల్పల్లె, రాంరెడ్డిపల్లె, కొండాపూర్, గూడెం, గూడూరు, నామాపూర్, ముస్తాబాద్, పోత్గల్, తెర్లుమద్ది గ్రామాల ఆయకట్టుకు సాగునీరందుతుంది. మూడు మండలాల్లో కలిపి 13 వేలకు పైగా ఆయకట్టు ఉండగా, అత్యధికంగా ముస్తాబాద్ మండలంలోనే 8,556 ఎకరాల ఆయకట్టు ఉంది. ఎగువ మానేరు నుంచి తెర్లుమద్ది చివరి ఆయకట్టు వరకు 22 డిస్ట్రిబ్యూటర్లు ఉండగా, చిన్న చిన్న డిస్ట్రిబ్యూటర్లు దాదాపు 40 వరకు ఉన్నాయి. కాల్వల ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. కాల్వలు, తూంలు, షట్టర్లు చెడిపోయి ఏళ్లు కావస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎగువ మానేరు కాల్వలో అక్కడక్కడ ఉపాధి హామీ కూలీల ద్వారా పూడిక, పిచ్చి మొక్కలను తొలగించినప్పటికీ మరికొన్ని చోట్ల బాగా పెరిగిపోయాయి. నీరు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగు నీరు సాఫీగా పారేందుకు కాల్వలు, తూంల మరమ్మతులు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. మాది తెర్లుమద్ది గ్రామం. ఎగువ మానేరు కాల్వ నీటిపై ఆధారపడి రెండెకరాల పొలం సాగవుతుంది. యాసంగి సాగు కోసం ఎగువమానేరు కాల్వ ద్వారా నీరు వదలారు. సంతోషంగా ఉంది. మండల కేంద్రంలోని మురుగు వచ్చి ఎగువ మానేరు కాల్వలో చేరుతుంది. దీంతో చెత్తచెదారం ఇందులో చేరి నీరు కలుషితమతుంది. కాల్వలో అక్కడక్కడ తుంగ, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి కొంత ఇబ్బంది తలెత్తుతుంది. ఏళ్ల తరబడి కాల్వలు, తూంలు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవు. అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేసి పంట చేతికొచ్చే వరకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

# పంచాయతీలకు నిధులు.. కొనసాగుతున్న పనులు



గజ్వేల్ : ఉపాధిహామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.60 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు ఇటీవల జారీ చేసింది. పల్లె ప్రగతి, 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపో క ఇబ్బందుల్లో ఉన్న పాలకవర్గాలకు తాజాగా మంజూరు కావడం కొంత ఊరటనిచ్చింది. గతేడాది ఇదే పథకం కింద రూ.62 కోట్లతో చేయగా బిల్లుల చెల్లింపు ఆలస్యమైంది. మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలో 499 పంచాయతీలకు ఉపాధి పథకంలో మురుగు కాల్వలు సీసీ రోడ్ల నిమిత్తం ఏటా నిధులను విడుదల చేస్తున్నారు. కూలీల చెల్లింపులకు 40 శాతం, నిర్మాణ సామగ్రికి 60 శాతం నిధులు కేటాయిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచనతో కలెక్టర్ ఛైర్మన్గా ఉన్న కమిటీ ప్రతిపాదనలు పంపించడంతో మంజూరు చేశారు. రహదారుల నిర్మాణంలో ఎంపీడీవో, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో హడావిడిగా చేయడంతో కొన్నిచోట్ల నాణ్యత లోపించింది. ఆర్థిక సంవత్సరం లోపు చేయకపోతే నిధులు వెనక్కి వెళతాయి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.60 కోట్లు మంజూరయ్యాయని సిద్దిపేట పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రావు చెప్పారు. దుబ్బాక పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్అండ్బీ తారు రహదారులు అక్కడక్కడా గుంతలు, కంకర తేలాయి. వాహనదారులు తిప్పలు పడుతున్నారు. పట్టణం నుంచి చేర్యాపూర్ మీదుగా హబ్షీపూర్కు వెళ్లే దారిపై రామసముద్రం చెరువు కట్ట వద్ద గుంతలు ఏర్పడ్డాయి. రెణ్నెల్ల క్రితం మంత్రుల పర్యటన సందర్భంగా తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రస్తుతం మళ్లీ అదే దశకు రోడ్లు చేరాయి. దుబ్బాక నుంచి లచ్చపేటకు వెళ్లే మార్గంల పెద్దమ్మ గుడి ముం దుతారు రోడ్డుపై కంకర తేలింది. ఇటీవల దుబ్బాక ముదిరాజ్ సంఘం ప్రతినిధులు రెండుపూడ్చారు. పెద్ద చెరువు అడుగు నుంచి నీరు లీకేజీ అవుతుండటంతో రోడ్డు బురదగా మారుతోంది. దుబ్బాక నుంచి దుంపలపల్లి దారి అస్తవ్యస్తంగా తయారైంది. దుబ్బాక–ముస్తాబాద్ రెండు వరుసల రహదారి నిర్మాణానికి అతి త్వరలోనే రూ.13 కోట్లతో పనులు ప్రారంభించనున్న ఆర్అండ్బీ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హుస్నాబాద్ :గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్కుమార్ అన్నారు. అక్కన్నపేట మండలం చౌడుతండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని గిరిజనులు ఎన్నో ఏళ్లగా పోరాడినా ఏ ప్రభుత్వం పట్టించుకోలే దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ గిరిజన తండాలు గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ శాతాన్ని 10కి పెంచారని, దీని అమలుకు ప్రత్యేక జీవో జారీ చేశారన్నారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు కృషి చేస్తానన్నారు. కేయూ విశ్రాంత ప్రొఫెసర్ సీతారాంనాయక్ మాట్లాడుతూ ఒకే భాష, ఒకే వేషధారణతో దేశవ్యాప్తంగా 17 కోట్ల గిరిజనులు ఉన్నారు. ట్యాంక్బండ్పై సేవాలాల్, రానే నాయక్ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతకుముందు అక్కన్నపేట నుంచి చౌడుతండా వరకు ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మహిళల సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. బంజారాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రాజ్కుమార్ జాదవ్, తెరాస రాష్ట్ర కార్యదర్శి రూప్సింగ్, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతినాయక్, ఎంపీపీలు మాలోతు లక్ష్మి, లకావత్ మానస, జడ్పీటీసీ సభ్యురాలు భూక్యా మంగ, ఎమ్మెల్యే సతీశ్కుమార్, లంబాడా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయకులు లేక మూతపడుతున్న పశువైద్య ఉపకేంద్రాలు



కోదాడ : ప్రభుత్వం పాడి రైతులకు గేదెలను, మాంసం ఉత్పత్తి కోసం గొర్రెలు, మేకలను పలు రకాల రాయితీలతో అందిస్తోంది. కానీ వీటి సంరక్షణకు ఏర్పాట్లు చేయకపోవడంతో వందల సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల వారికి అవగాహన కొరవడటం, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం పశువులకు శాపంగా మారుతోంది. ఏడాదికి ఒక్కసారి గ్రామంలో నట్టల నివారణ శిబిరాల పేరిట రెండు రోజులు హడావుడి చేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 41 ప్రాథమిక పశు వైద్యశాలలు, 5 ప్రాంతీయ పశు వైద్యశాలలు,
42 ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిలో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 15 పశు వైద్య ఉపకేంద్రాల్లో సహాయకులు లేక వారానికి ఒక్కరోజే ఉపకేంద్రాలు తెరుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సిబ్బంది లేకపోవడంతో మూసి ఉంటున్నాయి. ప్రభుత్వం 108 తరహాలో పశువులను వైద్యశాలలకు తరలించేందుకు సంచార పశు వైద్యశాల పేరుతో 1962 టోల్ఫ్రీ నంబరును అందుబాటులోకి తెచ్చింది.
దీనిపై గ్రామీణ రైతులకు అవగాహన లేదు. గ్రామీణ ప్రాంతాల్లో దీని పనితీరుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉంది. వారంలో ఒక్కరోజు ఉపకేంద్రం తెరుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పశువులు రోగాల బారిన పడినప్పుడల్లా పక్క గ్రామాలకు తీసుకెళ్తున్నాం. గ్రామంలో పశు వైద్య సహాయకులను వెంటనే భర్తీ చేసి సేవలు ప్రారంభించాలి. గ్రామస్థులకు పశుపోషణే జీవనాధారం. జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు తమ సమస్యను మొర పెట్టుకున్నా పట్టించుకోలేదు.

# ఆరోగ్య ఉప కేంద్రాలకు మహర్దశ



మెట్పల్లి:నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాలకు మహర్దశ పట్టనుంది. పలు కేంద్రాలకు సొంత భవనాలు సమకూరనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలు సొంత భవనాలు లేక పంచాయతీ కార్యాలయాలు, అద్దె గదుల్లో అసౌకర్యాల మధ్య సేవలు అందిస్తుండగా కొన్ని సొంత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.హామీ ఇచ్చిన మంత్రి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని 36 ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణానికి రూ.7.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వైద్యసేవలు అందించ డంలో సిబ్బంది, సేవలు పొందడంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్రావు కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించగా ఎమ్మెల్యే విద్యాసాగర్రావు నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల పరిస్థితిని వివరించారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. హామీ ఇచ్చిన మంత్రి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని 36 ఆరోగ్య కేంద్రాల సొంత భవనాల నిర్మాణానికి రూ.7.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు సమకూరడం వల్ల గ్రామాలు, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మెట్పల్లి మండలం జగ్గాసాగర్లోని ఆరోగ్య ఉప కేంద్రం. ఇక్కడ సొంత భవనం లేక గ్రామ పంచాయతీలోని ఓ చిన్న గదిలో ఏర్పాటు చేశారు. పంచాయతీలో నిర్వహిస్తుండడంతో అవసరాల నిమిత్తం పంచాయతీ కార్యాలయానికి వచ్చే వారు, వైద్యం కోసం వచ్చే వారు అసౌకర్యానికి గురవుతున్నారు.

# ఏజెన్సీ వనరులపై నిర్లక్ష్యం..!



కొత్తగూడ :కొత్తగూడ మండలం ఏజెన్సీలో నిక్షేప వనరులు మెండుగా నెలకొన్నాయి.. వనరుల సద్వినియోగంతో ఇక్కడి గిరిజనులకు ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో బొగ్గు, చైనాక్లే (తెల్లబంకమట్టి) నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నిక్షేపాల వినియోగంపై పాలకులు దృష్టిసారించడంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ చర్యతో ఏజెన్సీ గ్రామాల్లోని ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థికంగా పురోభివృద్ధిని పొందుతారు. పోడు వ్యవసాయం, ఇతర అటవీ ఉత్పత్తులపై ఆధారపడుతూ జీవించే ఆదివాసీలకు ఇక్కడి వనరులతో ఉపాధి మార్గాలను చూపించేందుకు అనువైన ప్రాంతంగా కొత్తగూడ, గంగారం మండలాలున్నాయి. ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను కల్పించాలని స్థానిక ఆదివాసీలు కోరుతున్నారు. గంగారం మండలం మడగూడ గ్రామ శివారులో చైనాక్లే నిక్షేపాలు పుష్కలంగా నెలకొన్నాయి. ఈ ప్రాంతపు గిరిజనులు ఉపాధి పొందేందుకు వాగుల ప్రాంతంలో తేలిన చైనాక్లే నిక్షేపాలను తవ్వి వెలికి తీసి సున్నంరాయిగా భావించి వినియోగిస్తున్నారు. కొందరు చాలా తక్కువ ధరకు వీటిని విక్రయిస్తుండడంతో వీరి కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదు. ఇక్కడి నిక్షేపాలను పరీక్షించిన భూగర్భశాఖ అధికారులు ఇవి సున్నంరాయి కాదని నాణ్యమైన 'చైనాక్లే' నిక్షేపమని పేర్కొన్నారు. దీని ద్వారా సిరామిక్ పరిశ్రమలు నెలకొల్పవచ్చని సూచించారు. కప్పులు, సాసర్లు, గ్లాసులు, టైల్స్ లాంటి పరికరాలను ఉత్పత్తి చేయవచ్చన్నారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాల్లోని భూగర్భంలో బొగ్గునిల్వలు ఉన్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. భూగర్భంలోని బొగ్గు నిక్షేపాలు కొన్ని ప్రాంతాల్లో భూమిపై పొర కిందనే దర్శనమిస్తున్నాయి. పూనుగొండ్ల గ్రామశివారులోని పుల్సంవాగులో వరద తీవ్రతకు కోతకు గురైనా వాగులో బొగ్గు నిల్వలు బయటపడ్డాయి. కొత్తగూడ, గంగారం మండలంలోని భూగర్భంలో బొగ్గు నిక్షేపాలున్నట్లు అధికారులు గుర్తించారు. పూనుగొండ్లవాగులోని బొగ్గునిక్షేపాలను పలువురు అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి.

## అధికారుల పనితీరుపై సభ్యుల ఆగ్రహం

ధర్మారం: అధికారుల పనితీరుపై ధర్మారం మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అధ్యక్షతన సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. మన ఊరు–మనబడి పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించినా అధికారులు పర్యవేక్షిం చడం లేదని సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేసిన బిల్లు చెల్లింపులతో పాటు, నూతనంగా అంచనాలను తయారు చేయడంలో ఆర్అండ్బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మన ఊరు–మనబడి పథకం ద్వారా సాగుతున్న పనులను ఎందుకు పర్యవేక్షించడం హాజరు కావడం లేదని సభ్యులు ప్రశ్నించారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com